

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 1 | మే | 2025 | పేజీలు : 20




# బాలికలు భళా!

- పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ
- రాష్ట్ర స్థాయిలో పదిలో మొదటి స్థానంలో మహబూబాద్ జిల్లా
- మూడవ స్థానంలో జనగామ జిల్లా
- 8వ స్థానంలో ములుగు జిల్లా
- 18వ స్థానంలో హనుమకొండ జిల్లా
- 22వ స్థానంలో జయశంకర్ భూపాలపల్లి
- 23వ స్థానంలో వరంగల్ జిల్లా

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 30, పదో తరగతి పరీక్షల్లోనూ బాలికల హవానే కొనసాగింది. ఎప్పటి మాదిరి గానే బాలురు వెనుకబడి పోయారు. ఇంటర్మీడియట్ ఫలితాల మాదిరిగానే పది ఫలితాలలోనూ బాలికలు సత్తా చాటారు. హనుమకొండ, వరంగల్ జిల్లాలు ఉత్తమ ఫలితాలు సాధిస్తాయని అనుకుంటే అందరి అంచనాలు తారుమారు చేస్తూ హనుమకొండ జిల్లా 18వ స్థానంలో, వరంగల్ జిల్లా 23వ స్థానంతో ఉమ్మ డి జిల్లాలో చివరిగా నిలిచింది.



**రాష్ట్రంలో మొదటి స్థానంలో మహబూబాబాద్ జిల్లా...**

రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లా అన్ని జిల్లాల కంటే 99.29 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. మహబూబాబాద్ జిల్లాలో బాలురు 4229, బాలికలు 3955 మంది పరీక్షలు రాయగా బాలురు 4195 , బాలికలు 3931 మంది ఉత్తీర్ణత పొందారు. ఉత్తీర్ణత శాతము 99.29 శాతం సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా జనగామ జిల్లాలో మిగతా 2లో..

# సమయం లేదు పనులు పూర్తి చేయండి

- భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పుష్కర ఏర్పాట్లు చేయాలి
- అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయండి
- రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- అధికారులతో కలిసి పనుల పరిశీలన

2లో




# ఈదురు గాలుల భీభత్సం..అకాల వర్షం

- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యం
- పలు చోట్ల చెట్లు నేలమట్టం.. ఎగిరి పోయిన ఇంటి రేకులు



2లో

## బాలికలు భళా!

మొదటి పేజీ తరువాయి..

బాలురు 2996,బాలికలు3238 మంది పరీక్షలు రాయగా బాలురు 2948, బాలికలు 3212 మంది ఉత్తీర్ణులు అయ్యారు. ఉత్తీర్ణత 98.81 శాతముతో రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచింది. ములుగు జిల్లాలో బాలురు 1608, బాలికలు 1526 మంది పరీక్షలు రాయగా బాలురు 1560, బాలికలు1500 మంది ఉత్తీర్ణత పొందారు. 97.64 శాతం ఉత్తీర్ణత తో రాష్ట్రంలో ములుగు జిల్లా 8 స్థానంలో నిలిచింది. హనుమకొండ జిల్లాలో బాలురు 6343, బాలికలు 5664 మంది పరీక్షలు రాయగా బాలురు 6063, బాలికలు 5479 ఉత్తీర్ణత పొందారు. 96.13 శాతం ఉత్తీర్ణత సాధించి 18 వ స్థానంలో నిలిచింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో బాలురు 1725, బాలికలు 1718 మంది పరీక్షలు రాయగా బాలురు 1606, బాలికలు 1615 మంది ఉత్తీర్ణత పొందారు. 93.55 శాతం తో 22 వ స్థానంలో నిలిచింది. వరంగల్ జిల్లాలో బాలురు 4779, బాలికలు4446 పరీక్షలు రాయగా 4369, బాలికలు 4219 ఉత్తీర్ణత పొందారు. 93.09 తో ఉమ్మడి జిల్లాలో వరంగల్ 23 స్థానంతో చివరిగా నిలిచింది.

## ఈదురు గాలుల భీభత్సం..అకాల వర్షం

**కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యం**

**పలు చోట్ల చెట్లు నెలమట్టం.. ఎగిరి పోయిన ఇంటి రేకులు**



మల్హర్, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య : మెరుపులు, ఉరుములతో బుధవారం సాయంత్రం వర్షం బీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులతో అన్నదాతలను నిలువునా ముంచిది. దీంతో పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దైన పరిస్థితి మండలంలో చోటు చేసుకుంది. భారీ ఈదురు గాలులు, మెరుపులు, పలుచోట్ల పిడుగుపాట్లతో మండల ప్రజలు, రైతులు, ప్రజలు ఆందోళన చెందారు. కళ్లు బైర్లు కమ్మే మెరుపుల బీభత్సవానికి, ఈదురు గాలులకు చిన్న పిల్లలు, పలువురు మహిళలు భయాందోళనకు గురయ్యారు. పలువురి ఇంటి రేకులు గాలికి కొట్టుకు పోయాయి. మండల కేంద్రంలోని తాడిచెర్ల లో ముడితనపెల్లి నారయణ ఇంటి ముందు ఉన్న రేకులు గాలికి ఎగిరి పోయాయి. సమీపంలో చెట్టు విరిగి నెలకొరిగాయి. మండలంలోని మల్లారం,తాడిచర్ల, ఎడ్లపల్లి, కొయ్యూరు, పెద్దతూండ్ల, చిన్నతూండ్ల, రుద్రారం, కొండంపేట, వల్లెంకుంట అన్సాన్ పల్లి తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం వర్షం వల్ల పూర్తిగా తడిసి ముద్దయింది. వరి ధాన్యాన్ని చూసిన అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా తయారై రైతుల కంట కన్నీరు పెడుతున్నారు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలు పండించిన రైతు కాపు చేతికి వచ్చే సమయానికి పంట వర్షం నీరు పాలు కావడంతో రైతుల పరిస్థితి అచేతనంగా మారి బోరున విలపిస్తున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



# సమయం లేదు పనులు పూర్తి చేయండి



**భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పుష్కర ఏర్పాట్లు చేయాలి**

**అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయండి**

**రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**అధికారులతో కలిసి పనుల పరిశీలన**

కాళేశ్వరం ఏప్రిల్ 30 (మేజర్ న్యూస్ సూర్య): సమయం తక్కువగా ఉంది సరస్వతీ పుష్కరణ పనుల్లో వేగం పెంచాలనిరాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు బుధవారంజయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాలేశ్వరంలో మే 15 నుండి 26 వరకు జరిగే పుష్కర మహోత్సవాల అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆయన కాలేశ్వరంలో వివిఐపి ఘాట్, గోదావరి ఘాట్, 100 గదుల సత్రం,





వైద్యశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరిలో వ్యర్థాలు తొలగించి పరిశుభ్రం చేయాలని సూచించారు. సమయం చాలా తక్కువగా ఉందని, ఆశించిన స్థాయిలో ఇప్పటి వరకు పనులు జరగలేదని అధికారులు గుర్తించి నిర్దిష్ట కార్యాచరణతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, అవసరమైన సదుపాయాలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున, అన్ని విభాగాలు అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. పనులు వేగవంతం చేసేందుకు కూలీలను పెంచాలని సూచించారు. పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పంచాయతి రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, దేవాదాయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ రెవెన్యూ కార్యాలయంలో పర్మనెంట్ గిర్ధావరి లేక పరేషాన్

తొర్రూర్ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ డివిజన్ కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో, పర్మినెంట్ గిర్ధవారి లేకపోవడంతో, ప్రజలు పరేషాన్ అవుతున్నారు. పేరుకే డివిజన్ కేంద్రం తప్ప, తహశీ ల్దార్ కార్యాలయంలో, గత సెప్టెంబర్ నెల నుండి, ఇప్పటివరకు, పర్మినెంట్ గిర్ధవారిని ఏర్పాటు చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. గత కొద్ది నెలలుగా మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి డిప్టేషన్ క్రింద గిర్ధవారిని పనిచేయించడం జరిగింది. వారం రోజుల క్రితం, అతని డిప్టేషన్ రద్దు కావడంతో, కొత్తగా గిర్ధ వారిని ఏర్పాటు చేయకపోవడంతో, స్థానిక మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్డీవో కార్యాలయం కూడా ఇక్కడే ఉన్న, ఈ సమస్యకు పరిష్కారం చూపకపోవడంతో, ప్రజలు





నివ్వరపోతున్నారు. స్థానికులు ఇంత ఇబ్బందులకు గురవుతున్న, అధికారుల నిర్లక్ష్యం వహించడం ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారు. తాశీ ల్దార్ కార్యాలయంలో, భూ సమస్యలను, విచారణ చేయాలన్న, కుల ధ్రువీకరణ ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పరిశీలన, చేయాలన్న గిర్ధవారి లేకపోవడంతో, రెవిన్యూ కార్యాలయం చుట్టూ, బాధితులు చెప్పులురిగేలాగా తిరుగుతున్నారని విశ్వసనీయ సమాచారం. డిప్టేషన్ రద్దు అయిన అనంతరం ఆర్డిఓ ఓ వ్యక్తిని, ఇచ్చినట్లే ఇచ్చి, తన కార్యాలయంలోనే పని చేయించుకుంటున్నట్టు స్థానికులు చెప్పుకొస్తున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించి, తక్షణమే రెవెన్యూ కార్యాలయంలో శాశ్వతమైన గిర్ధ వారి తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కాకతీయ యూనివర్సిటీ అంసా ఏ ఎం ఎస్ ఏ అధ్యక్షుడుగా గుండు రాజేష్



గణపురం రూరల్ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ యూనివర్సిటీ అంసా ఏ ఎం ఎస్ ఏ అధ్యక్షుడుగా గుండు రాజేష్ ఎన్నిక య్యారు ,కాకతీయ విశ్వవిద్యాలయంలో అల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జి గుండు సురేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ సూరజ్ కృష్ణ, డాక్టర్ కర్ర సదాశివ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రమౌళి పాల్గొనగా ఈ సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు అధ్యక్షుడుగా గుండు రాజేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా పోతరాజు ఉదయ్ కిరణ్ , జనరల్ సెక్రెటరీగా ఇప్ప భరత్, ఉపాధ్యక్షులుగా ప్రణయ్ ధర్మేందర్ ,సహాయ కార్యదర్శిగా సంజీవ్ ,కోశాధికారిగా బందల శ్రవణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల విద్యార్థులు స్వాతి పల్లవి, సిరి స్రవంతి శ్రీజ కల్పన పీటర్ జోన్ శంకర్ వంశీ రామకృష్ణ రాకేష్ రమేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



గణపురం రూరల్ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని వెంక టేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన ముత్యాల మనెమ్మ పాడి గేదే బుధవారం ఉదయం విద్యుత్ షాక్ తో మృతి చెందింది. ఉదయం గేదెల మందలకు వెళుతున్న క్రమంలో మినీ ట్రాన్స్ఫార్మర్ సమీపంలో ఉన్న ఎర్త్ వైర్ తగిలి మణెమ్మకు చెందిన పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు లక్ష విలువచేసే పాడి గేదె మృతి చెందడంతో మన కన్నీరుగా విలపించింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది.

# బాల్య వివాహ్ విముక్త్ భారత్ అందరి బాధ్యత

**బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**ఈ కార్యక్రమానికి చేయూతనివ్వడం హర్షనీయం**

**విల్ ఫర్ అసోసియేషన్ ఎన్జీవో డైరెక్టర్ రాజ్ కమల్ రెడ్డి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ విల్ ఫర్ అసోసియేషన్ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల**




భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:బాల్య వివాహ్ విముక్త్ భారత్ అందరి బాధ్యతని బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనిఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఈ కార్యక్రమానికి చేయూతనివ్వడం హర్షనీయమనివిల్ ఫర్ అసోసియేషన్ ఎన్జీవో డైరెక్టర్ వంగ రాజ్ కు మల్ రెడ్డి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ విల్ ఫర్ అసోసియేషన్ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో బాలల హక్కుల పరిర క్షణ బాల్య వివాహాల నివారణ కోసం పనిచేస్తున్న సంస్థ సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో అన్నారు బాల్యవివాహాల నివారణ కోసం మత పెద్దలలో ప్రచారాన్ని ప్రారంభించడం జరిగిందని మత పెద్దల నుండి లభించిన మద్దతు సహకారం అపారమైనదని వారన్నారు ఈ అక్షయ తృతీయకు భూపాలపల్లి జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరపబోమని హామీ ఇచ్చారని అక్షయ తృతీయ వివాహల సీజను దృష్టిలో ఉంచుకొని బాలల హక్కుల పరిరక్షణ కోసం దేశంలోన జయశంకర్ భూపాలపల్లి అతిపెద్ద పౌర సమాజ సంస్థల నెట్ వర్క్ ఉన్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ద్వారా బాల్యవివాహాల నిరోధకానికి వివిధ మతాల పూజారులుకు , పాస్టర్లకు ,చర్చి ఫాదర్స్ , మసీదు మౌలానా మత పెద్దలు వివాహ కార్యక్రమానికి ముఖ్యమైన పెద్దలు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బాల్య వివాహాలకు సహకరించిన ప్రతి ఒక్కరిపై చట్టరీత్యా చర్యలుంటాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ,ఐతు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు భూపాలపల్లి మాజీ జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని గుడి చైర్మన్ లట్ట రాజబాబు లు బాల్య వివాహ్ విముక్త్ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరం బాధ్యులమై బాల్యవివాహాలు లేని భారతదేశ నిర్మాణం కోసం కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.







# విజయోస్తు తో పది లమైన ఫలితాలు

### రాష్ట్రం లో జిల్లాకు మూడవ స్థానం

### ఉపాధ్యాయులకు,విద్యార్థులకు అభినందనలు

### ఫలించిన విజయోస్తు లేఖ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ సూర్య: ఈసారి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జనగామ జిల్లా రాష్ట్రం లో మూడవ స్థానం లో నిలిచిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు .ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులం దరిని,అలాగే కష్ట పడి చదివి ఉత్తిర్ణత సాధించి జిల్లా కి మంచి పేరు తెచ్చి పెట్టిన విద్యార్థులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారుపదవ తరగతి లో మెరుగైన ఫలితాలు సాధించేలా జిల్లా యంత్రాంగం విజయోస్తు కార్యక్రమం తో పక్కా ప్రణాళికతో ముందుకెళ్ళిందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేసారు 98.81 శాతంతో ఉత్తీర్ణత సాధించడంతో రాష్ట్రం లో జిల్లా కి మూడవ స్థానం దక్కిందన్నారు ఫలితాల్లో బాలికలదే హవా అని ఉత్తీర్ణతలో బాలురు 98.40 శాతం, బాలికలు 99.20 శాతం సాధించారన్నారు ఈ ఫలితాలు సాధించేందుకు జిల్లా విద్య శాఖ అధికారులు, ఉపాధ్యాయులు బాగా కృషి చేశారని తెలిపారు. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి పరీక్ష లకు సంబందించి జారీ చేసే ప్రతీ ఆదేశాన్ని పక్కాగా అమలు చేశారన్నారు.విద్యార్థులకు ఒత్తిడి ఊసే లేకుండా ప్రైవేట్కు దీటుగా గట్టి పోటీ ఇచ్చేలా తీర్చిదిద్దామ్మన్నారుప్రత్యేక తరగతుల తో పాటు విద్యార్థులు ఏ సబ్జెక్ట్ లో అయితే కాస్త వెనుకబడి ఉంటారో అలాంటి వారి పైన ప్రత్యేక దృష్టి పెట్టి ఆయా సబ్జెక్ట్ లో వారికి పట్టు వచ్చేలా చూసామన్నారు.సబ్జెక్టులన్నీ రివిజన్తోపాటు శిక్షణ, పరీక్షలు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సబ్జెక్టు వారీగా రివిజన్ చేయించి వారి సందేహాలను నివృత్తి చేసేలా ఉపాధ్యాయులు ప్రతిక్షణం పరిశీలించారన్నారు వెనక బడిన విద్యార్థులు సైతం చదువులో రాణించి వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా పక్కా ప్రణాళిక తో విద్యార్థులను సన్నద్ధాం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. విద్యా సంవత్సరం ఆరంభం నుంచే విజయోస్తు కార్యక్రమాన్ని రూపొందించి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించామని అన్నారు. తొందరగా సిలబస్ పూర్తి చేసి ప్రత్యేక తరగతులతో వ్యక్తిగత శ్రద్ధ వహించి మార్గదర్శనం చేసి విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించామన్నారు . ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించిస్థాయిల వారీగా విద్యార్థులను సమూహాలుగా విభజించి, రోజువారి లక్ష్యాలతో బోధించేలా ఉపాధ్యాయులకు తగు ఆదేశాలు ఇచ్చామన్నారు పదవ తరగతి విద్యార్థుల పైన కలెక్టర్ స్పెషల్ ఫోకస్ అకాడమీక్ ఆరంభం నుంచే పదవ తరగతి విద్యార్థుల మీద జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధ వహించారు .సిలబస్ ఎంత వరకు అయ్యింది అని ఎప్పటికప్పుడు జూమ్ మీటింగ్ ద్వారా కలెక్టర్ సమీక్షించేవారు వెనుకబడిన విద్యార్థుల మీద దృష్టి పెట్టారు. ప్రతీ నెల ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి విద్యార్థుల పురోగతి ని అడిగి తెలుసుకునే వారు .అలాగే విజయోస్తు స్మార్ట్ మెటీరియల్ పేరు తో గణితం పుస్తకాన్ని ప్రతీ పదవ తరగతి విద్యార్థి కి అందించారుప్రతీ విద్యార్థిని ని ప్రతీ ఉపాధ్యాయుడు దత్తత తీసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఆదేశించారు ప్రతీ మండలం లో ప్రేరణ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తాను కూడా పాల్గొని విద్యార్థుల కు సబ్జెక్ట్ నిపుణుల ద్వారా ప్రోత్సహించారు.జిల్లా కలెక్టర్ స్వయం గా పదవ తరగతి పరీక్ష ల్లో ఉత్తమ ఫలితాలు ఎలా సాధించాలి అనే దాని పై ప్రతీ విద్యార్థి కి పంచ సూత్రాలతో విజయోస్తు లేఖ ను అందించారు పదవ తరగతి విద్యార్థులతో ఎప్పటికప్పుడు పాఠశాల లను సందర్శించి ముఖాముఖీ గా ఎలా చదువుతున్నారని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకునే వారు .జిల్లా లో ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులకు మాక్ పరీక్షలను నిర్వహించారు కలెక్టర్ ని కలిసిన విద్యా శాఖ అధికారులు. పదవ తరగతి ఫలితాల్లో మూడవ స్థానం జిల్లా కి వచ్చినందున జిల్లా విద్య శాఖ అధికారులు క్యాంపు కార్యాలయం లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని కలిసి స్వీట్ లు అందించి సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ విజయోస్తు సంబరాలను మే 2 న నిర్వహించనున్నట్లు కలెక్టర్ వారికి తెలిపారు







## మహాత్మా శ్రీ బసవేశ్వర చూపిన మార్గంలో నడవాలి

### సమాజంపై అవగాహన కల్పించిన మొదటి గురువు శ్రీ బసవేశ్వర

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ సూర్య: మహాత్మా శ్రీ బసవేశ్వర చూపిన మార్గంలో నడవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.బుధవరం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మా శ్రీ బసవేశ్వర 892వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మా శ్రీ బసవేశ్వర చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న అనేక మూఢాచారాలను పారద్రోలి కుల, మత, వర్ణ రహిత నవ సమాజాన్ని నిర్మించడానికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్, డీఎస్సీడీఓ విక్రమ్, వీరశైవ లింగాయత్, కమ్యూనిటీ జిల్లా అధ్యక్షులు పక్కెర సిద్ధయ్య, కమ్యూనిటీ సభ్యులు, ఇతర సంబంధిత అధికారులు, హెచ్ఒబ్ల్యూఓలు, కలెక్టరేట్, సంబంధిత కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



# ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు

### రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### ఎల్కేశ్వరం ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

కాళేశ్వరం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.బుధవారం మహాదేవపూర్ మండలం ఎల్కేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇండ్లు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..సమాజంలోని పేదవర్గాలకు గౌరవప్రదమైన జీవన వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ద్వారా నివాస అవసరాలను తీర్చడమే కాదు, మెరుగైన మౌలిక వసతులు కూడా కల్పించనున్నామని తెలిపారు. ప్రభుత్వ సంకల్పం మేరకు ప్రతి కుటుంబానికి ఇల్లు మౌలిక వసతులను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో



నాణ్యత, సమయ పాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.





# తొర్రూరు పట్టణ కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

### పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు

### మామిడాల యశస్విని ఝూన్సీ రెడ్డి

### పట్టణ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చడంతో హర్షం

తొర్రూర్ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాన్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోమినీ ట్యాంక్ బండ్ కల సహకారం చేయడంతో, స్థానిక పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద చెరువు కట్ట నిర్మాణ పనులను అధికారికంగాతొర్రూరు మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం , జేసీబీ యంత్రం ఎక్కి స్వయంగా స్టీరింగ్ తిప్పి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా







ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, తొర్రూరు పట్టణానికి ఇది ఒక చారిత్రకమైన రోజుఅన్నారు. పట్టణ ప్రజల దీర్ఘకాల వాంఛను నెరవేర్చడం నా వ్యక్తిగత గర్వంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ చెరువు కట్ట నిర్మాణం పూర్తి అయితే పట్టణానికి వరద సమస్య తొలగిపోవడమే కాక, భూగర్భ జలాల స్థాయి పెరగడం, పర్యావరణం రక్షించబడడం, అలాగే అందమైన సుందర ప్రాంతంగా మారడంజరుగుతుందనీ వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ప్రజల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా తీసుకొని ముందుకు సాగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు, న్యాయం చేకూరుతుందని వారు తెలిపారు. తొర్రూరు పట్టణ అభివృద్ధిలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అవుతుందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. మీ అందరి మద్దతుతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ పనులు ప్రారంభించడంతోస్థానిక మున్సిపల్ అధికారులు, పట్టణ ప్రజలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝూన్సీ రెడ్డిల కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనులలో ఎలాంటి అవకతవకలు జరగకుండా, కాంట్రాక్టర్ స్థానిక మున్సిపల్ అధికారులు, కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి, త్వరితగతి నా పనులు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గంజి విజయ్ పాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు, సోమ రాజశేఖర్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మున్సిపల్ అధికారులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, పట్టణ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

### భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రూపొందించిన

# చట్టం భూ భారతి






నెక్కొండ,ఏప్రిల్ 30: రాష్ట్రంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన చట్టం భూ భారతియని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రైతు వేదికలో బుధవారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి₹ మాట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు.అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు.భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రైతులు తమ భూముల సమస్యలు సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. భూ భారతి చట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికే అవగాహన సదస్సులు నిర్వహిస్తుస్తున్నట్లు తెలిపారు.అంబేద్కర్ జయంతి రోజున భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-2025 ను ప్రారంభించిందని, ఈ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా భూభారతిలో అప్పిలు వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు.ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే రాజస్వ మండల అధికారి / సబ్ కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, అక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. భూమి కొనుగోలు, పాలు పంపకం, వారసత్వ భూమి మార్పిడిలో సర్వేయర్ రూపొందించిన కమతం నక్షను జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూముల విరాసత్ సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయని అన్నారు. ప్రతి కమతానికి భూధార్ కార్డును కేటాయించి దీనిలో హద్దులతో కూడిన మ్యాప్ పొందుపరచనున్నట్లు చెప్పారు.ఈ పోర్టల్లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ప్రత్యేక మాడ్యూల్స్, సెక్షన్స్ గురించి కలెక్టర్ కూలంకషంగా వివరించారు. త్వరలో జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి, పరిశీలించిన పిదప జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతన చట్టం, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులలో రైతులు, ప్రజల భూ సమస్యలకు సంబంధించిన సందేహాలను రెవిన్యూ అధికారులు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి గోవింద రాజన్,వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ రాజకుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.







# మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీధర్ బాబు

### గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలింపు

కాళేశ్వరం (మహాదేవపూర్) ఏప్రిల్ 30 ( మేజర్ న్యూస్ సూర్య): కాలేశ్వరంలో సరస్వతీ పుష్కరాల పనుల పురోగతిపై రివ్యూ నిర్వహించి మహదేవ్ పూర్ నుండి కాటారం వెళ్తుండగా మార్గమధ్యలో బొమ్మాపూర్ క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అటువైపు వెళ్తున్న మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గాయలైన వారిని గమనించి తన వాహనాన్ని ఆపి, విషయం తెలుసుకొని వెంటనే వారిని తన స్కార్పియో ప్రత్యేక వాహనంలో హాస్పిటల్ కు తీసుకెళ్లి చికిత్స చేయించాలని స్థానిక పోలీసులకు సూచించారు.ఆస్పత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.



## పది ఫలితాల్లో ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థిని సిరిచందన ప్రతిభ

### 561 మార్కులతో మొదటి స్థానం



గణపురం రూరల్ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థిని సిరిచందన ఉత్తమ ప్రతిభ కనబరిచి 561 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది.550 డి దీపాన్విత 541 బి దీక్ష 532 కె నిహారిక 521 జి వైష్ణవి మార్కులు సాధించారు 500 పైన మార్కులు సాధించిన విద్యార్థులు10 మంది కాగా100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు యాజమాన్యం తెలిపారు. గత 20 సంవత్సరాలు మండలంలో కార్పొరేట్ కు దీటుగా అగ్రగామిగా నిలుస్తున్న ఏకైక పాఠశాల ప్రొబెల్ మోడల్ హై స్కూల్ అని పాఠశాల నిర్వాహకులు ల్యాదల్ల యాదగిరి గౌడ్, పబ్బ శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డి లు అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## పది ఫలితాల్లో మండల స్థాయిలో టాపర్ గా నిలిచిన శ్రీ నేతాజీ పాఠశాల విద్యార్థులు

### మొదటి స్థానంలోరామ్ చరణ్ రెండో స్థానంలో కేసరి సహని



గణపురం రూరల్ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: బుధవారం విడుదలైన పది ఫలితాల్లో మండల స్థాయిలో శ్రీ నేతాజీ పాఠశాల విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. మండలలో బస్వరాజుపల్లి శ్రీ నేతాజీ ఉన్నత పాఠశాల 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఫలితాలతో బూర రామ్ చరణ్(567), కేసరి సహని( 563), లుబ్న షరీఫ్ ( 557), మండల స్థాయిలో ప్రథమ , ద్వితీయ స్థానాలతో పాటు పది మంది విద్యార్థులకు పైగా 500 మార్కుల పైన కైవసం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంతటి అఖండ విజయానికి చేయూ తనందించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి శ్రీ నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య అభినందనలు తెలిపారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: మే 5వ తేదీ సోమవారం నుండి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి జిల్లా క్రికెటర్ అసోసియేషన్ కార్యదర్శి సురిమిల్ల శ్రీనివాస్ తెలిపారు ఆసక్తిగల బాలికలు బాలురు అండర్ 8 నుండి 20 వయస్సు లోపు ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిరోజు ఉదయం ఆరు గంటల నుండి 8 గంటల వరకు మాత్రమే పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా తెలుపు రంగు యూనిఫామ్ ధరించి రావాలని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి 88978 05683 9849954299 పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ కోచ్ బట్టుతన్వీర్ విక్రమ్ రాజు ప్రణయ్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణం

### కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్సీ నిధుల నుండి రూ.5 లక్షలు

### త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు..మెరుగైన పి.ఆర్. సి

### ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

### ఘనంగా గీసుగొండ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రావు పదవీ విరమణ కార్యక్రమం



గీసుగొండ ఏప్రిల్ 30 మెజర్ న్యూస్ (సూర్య): ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని,శేష జీవితం ఆనందంగా గడపాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు.బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల గీసుగొండ ప్రిన్సిపాల్ నండెల్లి అశోక్ రావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రిన్సిపాల్ అశోక్ రావు వృత్తి నిబద్ధతకు మారుపేరు అని,కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.అశోక్ రావ్ రిటైర్మెంట్ వల్ల ఒక మంచి ప్రిన్సిపాల్ ను విద్యావ్యవస్థ కోల్పోతుందని అన్నారు.ప్రస్తుత పరిస్థితులలో విద్యాభివృద్ధికి మనమందరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్సీ నిధులనుండి రూ.5 లక్షలు కేటాయిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా అశోక్ రావు పై రచించిన పాటల సీడిని ఆయన ఆవిష్కరించారు.అనంతరం అశోక్ రావు మంజుల దంపతులను ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు.టి ఎస్ గీసుగొండ మండల అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి మార్త శ్రీనివాస్,బాధ్యులు సురేష్ రెడ్డి,కొండూరు సుధాకర్, రాజన్న, సురేష్, రాజేష్, కళాశాల అధ్యాపకులు, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో ఎంజీఎం పాఠశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

### విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం



గణపురం రూరల్ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో సత్తా చాటారు. మొత్తం 24 మంది విద్యార్థులకు గాను 561/600 మార్కుల తో బి. ఐశ్వర్య మొదటి స్థానం ,560/600 మార్కులతో బి.అక్షయ ద్వితీయ స్థానంలో నిలిచారు. అంతేకాకుండా 500 మార్కులకు పైబడి 12 మంది విద్యార్థులు సాధించి జిల్లాలో అగ్రశ్రేణి సంస్థగా ఎంజీఎం హై స్కూల్ ను నిలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన ఫలితాలు మా విద్యార్థులు సాధించడానికి కారణం వారి క్రమశిక్షణ, పట్టుదల, కఠోర, నిరంతర శ్రమ , అంకితభావం కలిగిన సమర్థులైన ఉపాధ్యాయులచే బోధన ఎప్పటికీ వెన్నంటి ఉండే తల్లిదండ్రుల ప్రోత్సాహం, సకల సౌకర్యాలు వారికి అందించడం వల్ల జిల్లాలో మహోన్నత ఫలితాలు సాధించడం జరిగిందని హర్షం వ్యక్తం చేస్తూ, పుష్పగుచ్ఛంతో విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఆలయ కమిటీ చైర్మన్ పాలకమండలిని

## ఆదివాసులకే కేటాయించాలి

### ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు ఆదినారాయణ



మంగపేట, ఏప్రిల్ 30, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థాన చైర్మన్ పాలకమండలిని ఆదివాసీలకె కేటాయించాలని ఆదివాసి ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ కోరారు. పూర్వంలో దట్టమైన అడవులు ఉన్నప్పటికీ కాలి నడకన వెళ్ళి ఆదివాసుల ఆరాధ్య దైవంగా లక్ష్మీ నృసింహ స్వామిని కొలవబడే వారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, అన్నెబోయిన సమ్మయ్య, తోలెం నర్సింహా రావు, తోలేం సుధాకర్, జబ్బ నరేష్, నల్లెబోయిన లక్ష్మణ్ దొర, పూనెం రాములు , కొమరం రవి, తదితరులు పాల్గొన్నారు.



## దైవ సన్నిధిలోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి, ఏప్రిల్ 30(మేజర్ న్యూస్ సూర్య):దైవ సన్నిధిల్ లోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామి డాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్సుని రెడ్డి పాల్గొని ఆడపడుచులతో కలిసి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి,బోనం ఎత్తి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశ్విని రెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ప్రజలతో కలిసి ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాలలో బడి గుడి ఉంటే ఆ గ్రామాలు సకల సౌభాగ్యాలతో శాంతియుతంగా ఉంటాయన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముదిరాజులకు తగిన గౌరవం లభిస్తుందని అన్నారు.మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని,గ్రామస్తుల కోరిక మేరకు ఆలయానికి ఉచిత విద్యుత్ అందించి, ఆలయాల అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రారంభించిందని అన్నారు.నియోజకవర్గ ప్రజలందరికీ ఏ సమస్యలు ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్య, మాచర్ల ప్రభాకర్,మాందాటి సుదర్శన్ రెడ్డి కాంచనపల్లి వనజారాణి తదితరులు పాల్గొన్నారు..

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో

# ఎస్సార్ విద్యాసంస్థల విజయభేరి



D. DEEKSHITH REDDY (586/ 600)
HT.NO. 2513100052



MANIVARDHAN(584/600
HT.NO. 2509101294

హనుమకొండ, ఏప్రిల్ 30 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలో జిల్లాలో ఎస్సార్ విద్యా సంస్థల విద్యార్థులు మరోమారు తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు. ఇంతటి విజయానికి కారణం క్రమశిక్షణతో కూడిన విద్య, పటిష్టమైన పాఠ్య ప్రణాళిక, అంకిత భావం కలిగిన ఉపాధ్యాయుల బృందంతో మాత్రమే సాధ్యమవుతుందని ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ ఏ వరద రెడ్డి అన్నారు. సక్కర శివ ప్రియ 586/600, డి దీక్షిత్ రెడ్డి 586/600, ఎస్ మనస్విని 585/600, మనీ వర్ధన్ 584/600, శివ చరణ్ 584/600, వి.హాసిని 584/600, 23 మందికి పైగా580 కి పైగా మార్కులు విద్యార్థులు సాధించి రాష్ట్రంలో ఎస్సార్ విజయపతాకాన్ని ఎగరవేశారన్నారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని ఆచరణలో పరుస్తూ ఒత్తిడి లేని వాతావరణంలో క్రమశిక్షణ సృజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. మా విద్యాసంస్థలను పోటీ పరీక్షలవిధంగా పదో తరగతి విద్యార్థులకు ఐఐటి, మెడికల్, ఫౌండేషన్ లో ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులను అన్ని పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి గాను ఒక బృహత్తరమైన పద్ధతిలో ప్రైమ్ స్కూల్స్ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అఖండ విజయాన్ని సాధించి విద్యార్థులను ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను అధ్యాపకుల బృందానికి ఎస్సార్ విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి సంతోష్ రెడ్డిలు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



. MANASWINI (585 /600)
HT.NO.2513101076



AKKARA SHIVA PRIYA(586/600
HT.NO. 2504105992



SHIVA CHARAN (584/600)
HT.NO. 2509101296



V. HASINI (584/600)
HT.NO.2505105468

# ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు

### సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్

### భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ కమీషనర్

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 30 (మేజర్ న్యూస్): రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి సిసిఎల్ఏ కమీషనర్, భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాలు ఉన్న 4 జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ములుగు జిల్లా రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్, ఆర్డీఓ వెంకటేష్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకొని, రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. పైలట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల




పరిష్కారానికి చర్యలు తీసుకో వాలని కలెక్టర్ లకు సూచించారు. సాధా బైనామా దరఖాస్తుల పరిష్కా రానికి ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెం కటాపూర్ మండలంలో ఉన్న 09 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సద స్సులు నిర్వహించామని తెలిపారు. సర్వే నెంబర్ సమస్యలు, విస్తీర్ణ సమస్యలు, సాదా బైనామ దరఖా స్తులు మొదలగు వివిధ రకాల భూ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం అందించిన మార్గదర్శకాలు, భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో తహసీల్దార్లు విజయ భాస్కర్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి ఫలితాల్లో

## శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



గణపురం రూరల్ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: బుధవారం విడుదలైన 2024-25 ఫలితాలలో శ్రీ నారాయణ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత తో పాటు అత్యుత్తమ మార్కులు సాధించిన, మా విద్యార్థి మూల అవినాష్ 557/600వంగ నందిని 545/600 కొవ్వూరి శ్రీనిధి 542/600సింగం సాత్వికృష్ణ 540/600 దనియాల వరుణ్ 534/600 మార్క వరుణ్ 533/600 ఎర్రబెల్లి సాయి తేజ 528/600 మాడిశెట్టి పూజిత 526/600 కొర్ర సాయిరాం 516/600 బుడిగే అక్షిత 500/600 500 ల పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 10 మంది,450 నుండి 500 లోపు మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది, పరీక్షలకు హాజరైన వారు 20 మంది, ఉత్తీర్ణత శాతం 100 శాతం అత్యుత్తమైన ఫలితాలను సాధించిన విద్యార్థులను.శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నాగనబోయిన రవి డైరెక్టర్ శశిధరచారి గారు, ప్రిన్సిపాల్ స్వప్న చారి ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కారణమైన విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

## పదవ తరగతి ఫలితాల్లో కేజీబీవీ హవా

### వరుసగా నాల్గవసారి విజయ పరంపర



కన్నాయిగూడెం, ఏప్రిల్ 30(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం రోజున వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామంలో ఉన్న కేజీబీవీ విద్యార్థినులు నాల్గవసారి 100వందకు వంద శాతం ఉతీర్ణత సాధించినట్లు హాస్టల్ నిర్వాహకులు తెలిపారు.బుద్దె వైష్ణవి 554/600 మండల టాపర్ గా రాణించారు. మంగళారపు త్రిష 541/600 రెండవ స్థానం,ఆరెళ్ల భవ్యశ్రీ 532 మూడవ స్థానంలో నిలిచారు.కేజీబీవీ పాఠశాలలో 19మంది విద్యార్థినులల్లో 19మంది పాస్ కావడం జరిగిందన్నారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

### మండల టాపర్ గా ఎండీ నస్రత్



మంగపేట, ఏప్రిల్ 30, సూర్య(మేజర్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం వెలువడిన పది పరీక్షలలో ములుగు జిల్లా మంగపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ ఏడాది మండలంలో 370 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 356 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ మేనక తెలిపారు. వీరిలో జడ్పి హెచ్ ఎస్ మంగపేట విద్యార్థిని ఎండి నస్రత్ 539 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిందని, అదేవిధంగా జడ్పి హెచ్ ఎస్ నర్సింహ సాగర్ విద్యార్థి కర్రి రోహిత్ రెండవ స్థానంలో, జడ్పీహెచ్ఎస్ కమలాపూర్ పాఠశాల విద్యార్థి జై ప్రశాంతి మూడవ స్థానంలో నిలిచిందని అన్నారు. ఈ సందర్భంగా ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎంఈఓ మేనక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణను పూర్తి చేయాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30,మేజర్ న్యూస్ (సూర్య): ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణను పూర్తి చేయాలనిరాష్ట్రపౌరసరఫరాలు ,నీటిపారుదలఆహార శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.రబీ ధాన్యం సేకరణ పై బుధవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.అంతకుముందు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ ధాన్యం సేకరణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న, ప్రతిష్టాత్మక పథకాలలో ఒకటని తెలిపారు. రానున్న 15, 20 రోజులు జిల్లా కలెక్టర్లు ,పౌరసరఫరాలు, సంబంధిత శాఖల అధికారులందరూ ధాన్యం సేకరణకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని స్థాయిలోనే ప్రభుత్వ






అధికారులు, సిబ్బంది 15 రోజులు కష్టపడి పని చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ప్రతి రైతు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందేందుకు పూర్తి చర్యలు తీసుకోవాలని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ రైతుఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని ,అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని దాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. వీలైతే మధ్యంతర గోదాములలో సైతం దాన్యాన్ని ఉంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణ పై వివిధ వార్తా పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు తక్షణమే వివరణలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు ధాన్యం ఆరబెట్టే యంత్రాలు కొనుగోలు చేయాలని ఆదేశించారు. వర్షం వచ్చేందుకు అవకాశం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలనుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించడాన్ని వేగవంతం చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కొంతమంది మిల్లర్లు వివిధ కారణాలతో హెచ్ ఎన్ పి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యాన్ని నూకలు ఎక్కువగా అవుతున్నాయన్న సాకుతో సకాలంలో మిల్లుల వద్ద ధాన్యాన్ని దించుకోవడంలేదని, అలాగే క్వింటాలకు ఐదారు కేజీల తరుగు తీస్తున్నట్లు తమ దృష్టికి వస్తున్నదని, మిల్లర్లు ఎట్టి పరిస్థితులలో తరుగు తీయవద్దని ఆయన ఆదేశించారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో మే 15 వరకు అత్యంత ముఖ్యమైన కాలమని, ఈ సమయం మొత్తం అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సజావుగానిర్వహించాలన్నారు.ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్లు ఉంచాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సిపిఓ సుబ్బారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కృష్ణవేణి,జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, డిహెచ్ఓ మరియన్న, డిఏఓ విజయనిర్మల, మార్కెటింగ్ శాఖ ఏడి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.



# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**అత్యవసర పరిస్థితుల్లో ఇంటర్మీడియట్ గోదాములకు ధాన్యం తరలించాలి**

**ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి**

**తాళ్లు,తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు**

**ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, డిఎస్ఓ కొమరయ్య, డిఎం సివిల్ సప్లై స్ మహేందర్, డిసిఓ సంజీవరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, వీరికి 2 వేల 289 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని పేర్కొన్నారు. యాసంగి పంట కింద ఇప్పటి వరకు కొనుగోలు చేసిన 8 .8 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద



ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతులు ధర్నా చేయాల్సిన పరిస్థితి ఎక్కడ రావద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లులకు కేటాయించే ధాన్యం విలువలో 35 శాతం మాత్రమే మనం బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.

## పకడ్బందీ వ్యూహంతో అత్యుత్తమ విద్యా ఫలితాలు

**జిల్లాలో (162) పాఠశాలలలో 100శాతం ఉత్తీర్ణత**

**జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఆంధ్రూ రవీందర్ రెడ్డి**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30,మేజర్ న్యూస్ (సూర్య): పకడ్బందీ వ్యూహంతో అత్యుత్తమ విద్యా ఫలితాలు సాధించామని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఆంధ్రూ రవీందర్ రెడ్డి అన్నారు.జిల్లా లోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు 201 లో 162 పాఠశాలలు 100% రిజల్ట్స్ సాధించాయి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు582,580,579 ,574,563 మార్కులు సాధించారు.మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలోనే పదవ తరగతి ఫలితాలలో మొదటి స్థానంలో రావడానికి గల కారణాలు నవంబర్ నెల నుండి ప్రత్యేక తరగతులు పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం వేళలో నిర్వహించడం, విద్యార్థులకు స్పెషల్ టెస్టులు, వీక్లీ టెస్టులు గ్రాండ్ టెస్టులు, ప్రీఫైనల్స్ నిర్వహించి, అట్టి పరీక్ష పేపర్లను వెంటవెంటనే వాల్యుయేషన్ చేసి వాటిలో విద్యార్థులు చేస్తున్న తప్పులని సరిచేసి విద్యార్థులు ఇంకా ఎక్కువ అభివృద్ధి కావడానికి సబ్జెక్టు టీచర్లు ,హెడ్మాస్టర్లు నిరంతర పరిశ్రమ పర్యవేక్షణ చేశారు, అదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షల ముందు వరకు స్కూల్ కి హాజరయ్యేలా విద్యార్థులని, వారి తల్లిదండ్రులని ప్రోత్సహించి రేపు ఎగ్జామ్ అనే వరకు కూడా జిల్లాలోని ఏ విద్యార్థి కూడా పాఠశాలకు గైర్హాజరు కాకుండా తగిన చర్యలు చేపట్టడం జరిగినది. అదేవిధంగా ఏ విద్యార్థి అయినా ఏ కారణం చేత అయినా పాఠశాలకి రానియెడల అట్టి ప్రధానోపాధ్యాయులు వారి తల్లిదండ్రులను సంప్రదించి వారు పాఠశాలకు వచ్చేలా తగిన చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా విద్యార్థులు కేవలం పుస్తకాలు మాత్రమే కాకుండా వారికి అదనపు సమాచారము నిమిత్తము స్టడీ మెటీరియల్స్ జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు దాతల సహాయంతో స్టడీ మెటీరియల్ అందింపవేసే కార్యాచరణ నవంబర్ నెలలోనే నిర్వహించడం జరిగింది. దానివలన విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలే కాకుండా అదనపు సమాచారం నిమిత్తం స్టడీ మెటీరియల్ ఉపయోగపడింది. జిల్లా స్థాయిలో ప్రధానోపాధ్యాయుల సమావేశము, వాటిలో విద్యార్థుల యొక్క ప్రగతికి సంబంధించిన రివ్యూ కూడా గౌరవ కలెక్టర్ గారి పర్యవేక్షణ లో చేపట్టడం ఈ విజయానికి దోహద పడింది. జిల్లాలోని ప్రతి విద్యాసంస్థ వసతిగృహం పాఠశాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. వారు నిరంతరం పర్యవేక్షణ చేయడం ద్వారా ఇట్టి ఫలితాలు సాధ్యమైనవి న్నారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, ల నిరంతర సమీక్షలు సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని, డిఈఓ రవీందర్ రెడ్డి తెలిపారు. ఫలితాలు వెలబడిన అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన విద్యాశాఖ అధికారులు, డిఈఓ రవీందర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సైన్స్ ఆఫీసర్ అప్పారావు, ఏడి రాజేశ్వరరావు, ఏసీజీఈ శ్రీరాములు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పూర్ణచంద్రర్ , అజాద్ చంద్ర శేఖర్, విజయ కుమారి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నేను పదవులు, పనులు అమ్ముకోలేదు

**ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**

**గత ఎమ్మెల్యే 15ఏళ్లలో ఎం అభివృద్ధి చేశాడో అందరికి తెలుసు**

**1కోటి 19లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభం**


**మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్‌ఘనపూర్ (చిల్పూర్), ఏప్రిల్ 30, మేజర్ న్యూస్(సూర్య): నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం జనగామ జిల్లా చిల్పూర్ మండలం మండలం పల్లగుట్ట గ్రామంలో 1కోటి 19లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్థంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లగుట్ట గ్రామానికి ఎంత చేసిన తక్కువేనని,తనకు ఎల్లప్పుడూ అండగా పల్లగుట్ట ప్రజలు నిలుస్తారని తెలిపారు. పల్లగుట్ట గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ రోజు 1కోటి 19లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించుకున్నామని, అతి త్వరలో మరో కోటి రూపాయల సిసి రోడ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పల్లగుట్ట గ్రామానికి 50ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇచ్చానని త్వరలోనే మరో 50ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. పల్లగుట్ట గ్రామం చాలా పెద్ద గ్రామమని అందుకు అనుగుణంగా నిధుల కేటాయింపు కూడా పెద్దగానే ఉంటుందన్నారు. అందుకు పల్లగుట్ట గ్రామ ప్రజల సహకారం కావాలని తెలిపారు. గత ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎం అభివృద్ధి చేశాడో మీ అందరికీ తెలుసని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల నిధులు తీసుకువచ్చానని, రానున్న రోజులలో మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు గర్వపడే విధంగానే తన పని తీరు ఉంటుందని, తాను ఏనాడూ అవినీతికి పాల్పడలేదని, పనులు, పదవులు, పథకాలు అమ్ముకోలేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16నెలలోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. 2లక్షల లోపు పంట రుణాలు ఉన్న 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను ఒక్క ఏడాదిలోనే మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా సన్నాలకు 500 బోనస్ అందుస్తున్న మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలోని 3కోట్ల 10లక్షల మంది రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధరరావు, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,తహసీల్దార్ సరస్వతి,పీఆర్ డీ ఈ రాజగోపాల్, ఎంపీడీఓ శంకర్, ఎంపీవో మధుసుధనాచారి,పీఏసీఎస్ వైస్ చైర్మెన్ చిర్ర నాగరాజు, చిల్పూర్ గుట్ట డైరెక్టర్లు రత్నాకర్ రెడ్డి,పేరాల సుధాకర్,మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్, కాం ట్రాక్టర్ నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు,శ్యామ్ సుందర్, వేల్పుల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.









## సీపీఎం టీషర్ట్స్ కళాకారులకు గజ్జలు అందించిన దతాలు

జఫర్ గడ్, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా తమ్మడపల్లి జి గ్రామంలో సిపిఎం పార్టీ శ్రేణులను ఉత్తేజపరుస్తూ పదివేల రూపాయల విలువైన టీ షర్టు అందించిన రాపర్తి రాజు శ్రీరాములు 4000 రూపాయల విలువైన కళాకారులకు గజ్జలు అందించిన కొంత అంజయ్యలకు పార్టీ జిల్లా కమిటీ నుండి అభినందనలు తెలిపినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పేర్కొన్నారు.కమ్యూనిస్టులకు పురిటి గడ్డ అయిన తమ్మడపల్లి జి గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార కోసం నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నటువంటి పార్టీ శ్రేణులను మరింత ప్రోత్సహించడంలో భాగంగా అభిమానంతో సహాయ సహకారాలు అందించిన దాతలకుసీపీఎం పార్టీ ఎల్లవేళలా అండదండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు పార్టీ మండల కమిటీ సభ్యులు నక్క యాకయ్య గ్రామ నాయకులు వేల్పుల రవి ఎండి శంసోద్దిన్ వేల్పుల పెద్ద రాములు వడ్లకొండ రాజు పులిగిల్ల నాగరాజు వేల్పుల చిన్న రాములు రాపర్తి సోమయ్య చిలుకాని ప్రశాంత్ నక్క వేణు నక్క అజయ్ ఎండి జమాల్ దాతలు రాపర్తి రాజు కొంతం అంజయ్య పాల్గొన్నారు.



## విద్యుత్ ఘాతానికి పాడి ఆవు మృతి

వాజేడు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య ; మండలంలోని చెరుకూరు గ్రామంలో డి టి ఆర్ దగ్గర విద్యుత్ ఘాతానికి గురై మాద గురువయ్యకు చెందిన పాడి ఆవు మృతి చెందింది ఈ విషయం తెలుసుకున్న యజమాని అవును చూసి లబోది ఇవ్వమంటూ . ఆవు సుమారుగా 45 వేల విలువ చేస్తుందని ,అధికారులు స్పందించి ఏదైనా నష్ట పరిహారం ఇచ్చే విధంగా చూడాలని కోరుతున్నారు



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## వర్ధన్నపేట ఎస్ఐ చందర్

వర్ధన్నపేట మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ 30: సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఎస్సై చందర్ అన్నారు. బుధవారం వర్ధన్నపట మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై చందర్ మాట్లాడుతూ ప్రజలు అనుమానితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితులు ఫోన్ కాల్స్ ద్వారా మన యొక్క వ్యక్తిగత వివరాలు అడిగినట్లయితే చెప్పకూడదన్నారు. బ్యాంకు లావాదేవీలు ఓటీపీల సమాచారం ఎవ్వరికి ఇవ్వకూడదన్నారు. ఎవరైనా అపరిచితులు ఫోన్ కాల్స్ ద్వారా మేము బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని వ్యక్తిగత వివరాలు అడిగినట్లయితే సంబంధి బ్యాంకుకు వచ్చి మేనేజర్ మేనేజర్ తో మాట్లాడుతామని జవాబు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులకు పరీక్షలు పూర్తయినందున సమ్మర్ హాలిడేస్ లో టూర్స్ లొకేషన్స్ ప్లాన్ చేసుకున్న సమయాల్లో తమ నివాస గృహాల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని మొబైల్ ఫోన్లకు అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. నివాస గృహాలలో ఎవరైనా అపరిచితులు ప్రవేశించినప్పుడు వెంటనే తెలిసిపోతుందని సూచించారు. లేదా నివాస గృహాలకు తలుపులకు



డిజిటల్ లాక్, అలారం లాకులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఇండ్లలో ఏమైనా విలువైన వస్తువులు ఉన్నట్లయితే బ్యాంకు లాకర్ లో భద్రపరుచుకోవాలని సూచించారు. లేదా తమకు నమ్మకైన వ్యక్తుల భద్రపరచుకొని పెళ్లిళ్లకు తీర్థయాత్రలకు వెళ్లాలని అన్నారు.

# మహనీయుల ఆశయాలు యువతకు ఆదర్శం



గీసుగొండ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మహనీయుల ఆశయాలను మన మంతా ముందుకు తీసుకువెళ్ళాలని వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర నాయకులు వరంగల్ జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్,దళిత రత్న నమిండ్ల చిన్నస్వామి అన్నారు. బుధవారం గీసుకొండ మండలంలోని ఎలుకుర్తి గ్రామంలో ఎస్సీ కాలనీ గ్రామ పంచాయతీ కూడలి వద్ద పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

**వరంగల్ జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ - నమిండ్ల చిన్న స్వామి**

**ఎలుకుర్తిలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం**

ఈ సందర్భంగా ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మనకు ఈ జీవితాలను ఇచ్చిన వాళ్ల తల్లిదండ్రులు అయితే జీవితాలను నిలబెట్టిన మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావ్,మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు.ఏప్రిల్ నెల మహనీయుల పండుగలని అన్నారు. పహల్గాంలో ఉగ్ర దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని,ఉగ్రవాదాన్ని అణిచివేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య,గీసుకొండ మండల డిటి రవీందర్రావు, ఎల్కుర్తి గ్రామ పంచాయతీ సెక్రెటరీ నరేష్,వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్, టిఎస్,రాష్ట్ర నాయకులు వరంగల్ జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దళిత రత్న నమిండ్ల చిన్నస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారుఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ హరిత, అంగన్వాడీ టీచర్స్,ఆయా వర్కర్స్,మహిళలు పాల్గొన్నారు.





## ఉగ్రదాడికి నిరసనగా

# కొవ్వొత్తుల ర్యాలీ

వరంగల్ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య)పెహల్గాం ఉగ్రవాదుల దాడి చర్యలో అమరులైన భారతీయ యాత్రికులకు నివాళులర్పిస్తూ అమరవీరుల స్తూపం వద్ద జిటిఏ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుజ్జా వెంకటేశం,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బోజు వీరాచారి వరంగల్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నరేంద్ర స్వామి,బిల్లా కోటేశ్వరరావు,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సాంబమూర్తి,కోశాధికారి రాముల,ఆకోజు కిరణ్ ,కురుసపల్లి బిక్షపతి,తదితర సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

**పదిలో సత్తా చాటిన తాడిచర్ల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు**

# బాలికలదే హవా

మల్హర్, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితలలో తాడిచర్ల హై స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాదించారు.పన్నాల సాత్విక 526,అర్ని అక్షిత 489,చల్ల హర్షిత 487మార్కులు సాదించాగా ఇదే పాఠశాలలో బాలురు తాండ్ర అబ్రహాం 463 మార్కులు సాధించగా ముడితనపెల్లి అభినవ్ 448 మార్కులు సాధించారు. మండలంలోని పెద్దతూండ్ల హై స్కూల్ లో రమాకాంత్ 441,హారిక411సాధించి స్కూల్ ఫస్ట్ నిలిచారు. పెద్దతూండ్ల హైస్కూల్ లో 100/100 శాతం విద్యార్థులు ఉత్తిర్ణత సాధించటం తో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. మండలం లో పదవ తరగతి ఫలితలలో బాలికలే అధిక మార్కులు సాదించారు.వీరిని పలువురు అభినందించారు.









## ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సాధారణం

**జిల్లా పంచాయతీ అధికారి కల్పన**

**ఘనంగా పంచాయితీ అధికారి ఆడేపు ప్రభాకర్,పంచాయితి కార్యదర్శి నమిండ్ల రవికర్ బాబు పదవీ విరమణ సన్మానం**

గీసుగొండ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య): ఉద్యోగిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే పదవీ విరమణ తేది ఖరారు అవుతుందని వరంగల్ జిల్లా పంచాయితి అధికారి కటకం కల్పన అన్నారు.గీసుకొండ మండల పంచాయితి అధికారి ఆడేపు ప్రభాకర్,పంచాయితి కార్యదర్శి నమిండ్ల రవికర్ బాబు పదవీ విరమణ సన్మాన,అభినందన సమావేశం బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సంధర్భంగా డీపీఓ కల్పన మాట్లాడుతూ ఉద్యోగ జీవితం లో కుటుంబానికి దూరంగా ఎన్నో అటు,పొట్ల ను ఎదుర్కొని ఊ టారని,పదవీ విరమణ తరువాత కుటుంబ సభ్యులతో గడపటానికి సమయాన్ని కేటాయించాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు,మాజీ ప్రజా ప్రతినిధులు, సహా ఉద్యోగులు,పంచాయితి కార్యదర్శులు, ఆపరేటర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో మండల ప్రత్యేక అధికారి డి.సురేష్,డియల్పిఓ వేదవతి, ఎంపిడిఓ వెన్న కృష్ణవేణి,తహాశీల్దార్ యం.డి రియా జుద్దిన్,నెక్కొండ ఎంపిడిఓ వడ్లూరి ప్రవీణ్ కుమార్,ఎపిఓ మోహన్ రావు,ఎంపీఓ ల యునియన్ నాయకులు శేషంజన్ స్వామి,రఘుపతి రెడ్డి,శ్రీనివాసులు, కొమురయ్య,సునీల్ కుమార్ రాజు,శ్రీధర్,మాజీ ఎంపీపీ భిమగాని సౌజన్య,జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు,కాంగ్రెస్ జిల్లా నాయకులు రడం భరత్, తుమ్మనపల్లి శ్రీనివాస్, సూపర్ డెంట్ కమలాకర్, చంద్ర కాంత్, షాజహాన్,మాజీ సర్పంచ్ లు బోడకుంట్ల ప్రకాశ్,గోనె మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, ఆకుల రుద్ర ప్రసాద్,గజర్ల గోపిరాజబోఇన భిక్షపతి, శంకర్ రావు,శ్రీధర్,కళ్యాణి,వేణు ప్రసాద్,సునిత,వేల్పుల సురేష్, యం డి అలి,రఫీ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్. ఎస్. సి ఫలితాల్లో ఆర్డిఎఫ్ కల్లెడ విద్యార్థుల ప్రతిభ

పర్వతగిరి ( ఏప్రిల్ 30) సూర్య న్యూస్ : పర్వతగిరి మండలం ఆర్డిఎఫ్ కల్లెడ స్కూల్లో ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాల్లో 98% ఉతిర్ణత సాధించారు .ఈ ఫలితాలలో 600 మార్కులకు గాను 552 మార్కులు ఎల్ మౌనిక మొదటి స్థానంలో సిహెచ్ శృతి 549 మార్కులతో ద్వితీయ స్థానంలో మరియు డి.శ్రావణి 531 మార్కులతో తృతీయ స్థానంలో మరియు వీరితో పాటు తొమ్మిది మంది విద్యార్థిని విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస్ హై స్కూల్ ఇన్చార్జి సంతోష్ ప్రైమరీ ఇన్చార్జి రమేష్ ఏవో ఎస్ రాజు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు అభినందించారు

**పది ఫలితాల్లో మోడల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ**

**98.5 శాతం ఉత్తీర్ణత**

**పాఠశాల టాపర్లుగా నిలిచిన కీర్తన,సాయి శివాని, రీతిక**



గణపురం రూరల్ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మోడల్ పాఠశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల టాపర్ గా కీర్తన 542, నాగపురి సాయి శివాని, రితికలు 538 సమాన మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. పదో తరగతి పరీక్షకు 66 మంది విద్యార్థులు హాజరు కాగా65 మంది విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత 98.5 శాతం సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు. పాఠశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థినిలను మోడల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



### కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి


### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం రూరల్, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య :కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం గణపురం మండలంలోని అప్పయ్యపల్లి సీతారాంపూర్ గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ, సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పిఏసి చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్



అప్పయ్య పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కొడారి రవి మాజీ సర్పంచ్ దోమల రవీందర్ పిడిశెట్టి దేవేందర్ ఎలుకపెల్లి రమేష్ ప్రభాకర్ రెడ్డి కొప్పుల దేవేందర్ దోమల ఓదెలు ఐకెపి ఇన్చార్జి కాసర్ల రమ సాంబలక్ష్మి గుండు సుగుణ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మేక మృతి




వర్ధన్నపేట మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ 30: విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మేకకు విద్యుత్ షాక్ తగిలి మేక మృత్యువాత పడిన సంఘటన వర్ధన్నపేట పట్టణ పరిధిలోని భవానికుంట తండాలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం నునవత్ బిక్కు కు చెందిన మేకను మేతనమేపడానికి బుధవారం వ్యవసాయ పని వద్దకు తీసుకువెళ్లి తను వ్యవసాయ పనులు చేసుకుంటూ మేకను మేతకు వదిలాడు. మేక వ్యవసాయ పొలం గట్ల వద్ద పచ్చ గడ్డి తింటూ వెళ్లి విద్యుత్ సమీపంలోని సపోర్టు వైరు వద్ద మేతమేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన రైతు నునావత్ బిక్కు ఇరుగుపొరుగు వారికి సమాచారం అందించడంతోపాటు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యుత్ నిలిపివేయడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదంలో మేక మణించిందని అదే స్థానంలో రైతుల ఎవరైనా ఉంటే పెద్ద ప్రమాదం వాటి లేదని రైతులు చర్చించుకుంటున్నారు. ఈ ప్రమాదానికి విద్యుత్ శాఖ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని అన్నారు.

### టెన్త్ ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రస్థాయిలో 8వస్థానం

### 97.64శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

ములుగు రూరల్, ఏప్రిల్ 30 ( మేజర్ న్యూస్ సూర్య) : పదవతరగతి ఫలితాలు బుధవారం వెలువడగా ములుగు జిల్లా రాష్ట్రస్థాయిలో 97.64శాతం ఉత్తీర్ణత సాధించి 8వస్థానంలో నిలిచినట్లు డీఈవో జి.పాణిని తెలి పారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 2024--25 విద్యాసంవత్సరానికి గాను 3134మంది విద్యార్థులకు గాను 3060మంది పాసైనట్లు వెల్లడించారు. ఎనిమిదో స్థానంలో నిలవడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని హర్షం వ్యక్తం చేస్తూ, ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేసిన అధికారులు, ప్రధానోపాధాయులు, ఉపాధ్యాయులను అభినందించారు. కాగా, జిల్లాలో జాకారం సోషల్ వెల్ఫేర్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్.వర్షిత్ 575/600 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఎంఈవో వజ్జ తిరుపతి తెలిపారు. జంగాలపల్లి బ్రాహ్మణి స్కూల్ విద్యార్థి చేల గౌతం 571, కేజీబీవీ విద్యార్థిని నందిని 562 మార్కులు సాధించినట్లు వెల్లడించారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



భూపాలపల్లి రూరల్ (టేకుమట్ల) ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బండ శ్రీకాంత్ పాణి వెడ్స్ మానస వివాహ మహోత్సవానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు బుధవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్ పాణి - మానసలు ఆయురారోగ్యాలతో వారి జీవనం కొనసాగించాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల టౌన్ అధ్యక్షులు పెరుమాళ్ళ క్రాంతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు విగ్నేష్, బొల్లెపల్లి శ్రీకాంత్, ఎండి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజం



### - చేసిన సేవలు ప్రజల్లో నిలిచిపోతాయి

### - ఎస్సై పదవీ విరమణ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్క

### - రిటైర్ అయిన నలుగురు పోలీసు అధికారులను

### సన్మానించిన ఎస్పీ శబరీష్

ములుగురూరల్ , ఏప్రిల్ 30 ( మేజార్ న్యూస్ సూర్య) : ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని, విధుల్లో చేసిన సేవలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, మిగిలిన జీవితాన్ని కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా గడపాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖా మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. ములుగులోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో బుధవారం విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందిన ఎస్ ఐ లక్ష్మారెడ్డి ని గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పదవీ విరమణ పొందిన లక్ష్మారెడ్డి ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని, సర్వీస్ పూర్తి చేసిన ఎస్ఐ సేవలను గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, నాయకులు పాల్గొన్నారు.

**రిటైర్ అయిన పోలీసు ఉద్యోగులకు వీడ్కోలు పలికిన ఎస్పీ..**

ములుగు జిల్లా పోలీసు శాఖలో సర్వీసు ముగించుకొని బుధవారం పదవీ విరమణ పొందిన నలుగురిని జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఎస్సై పి.లక్ష్మారెడ్డి, పీసీఆర్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ బి.రవీందర్, ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎస్డి.కాజా మొయినుద్దీన్, ఏటూరు నాగారం పీఎస్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వి.రామారావులను ఎస్పీ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారన్నారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని తెలపిఆరు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం వారి వృత్తికే కాని వారి వ్యక్తిత్వానికి కాదని కొనియాడారు. కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పి రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్, ఆర్ఐ వెంకటనారాయణ, పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

### అక్షయ తృతీయ సందర్భంగా ప్రఖ్యాత వేయి స్థంభాల దేవాలయంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

### జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి

### రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ




హనుమకొండ సూర్య ప్రతినిధి ,ఏప్రిల్ 30, మేజర్ న్యూ సూర్య: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అన్నారు, బుధవారం రోజున అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రసిద్ధ వేయి స్థంభాల దేవాలయంలో షేర్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్ హెల్ప్ లైన్ సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి పాల్గొని మాట్లాడుతూ ముక్కు పచ్చలారని ఆడపిల్లలకు మూడు ముళ్ళతో భవిష్యత్ నాశనం చేయవద్దని, చదువు, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో వారు రాణించుటకు కృషి చేయాలని, అందుకు తగినట్లుగా ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసాయని వారు ఏ రంగమైతే కోరుకుంటారో ఆ రంగంలో అభివృద్ధి చెందుటకు తల్లి తండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పద్దెనిమిది సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం నేరమని, అందుకు సహకరించిన వారు చట్టం ప్రకారం శిక్షార్హులని అన్నారు.రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షుడు, వేయి స్థంభాల దేవాలయం ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన కోసం అర్చక సమాఖ్యతో పాటు పురోహితులు అనేక విధాలుగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని పురోహితులు సైతం సహకరిస్తున్నారని అయితే వయసు ధృవీకరణకు చాలా మంది ఆధారు కార్డు తీసుకువస్తే నిరాకరించి, పుట్టిన తేది సర్టిఫికెట్ మాత్రం సంబంధిత జనన మరణ అధికారి, లేదా సంబంధిత పాఠశాల హెడ్ మాస్టర్ ఇచ్చిన వాటిని మాత్రమే పరిగణలోకి తీసుకొని వివాహాలు చేయాలని, ఆ దిశలో కృషి చేయుటకు దేవాదాయ శాఖ దృష్టికి తీసుకువెళ్తానని, అక్షయ తృతీయ సందర్భంగా పెళ్ళిళ్ళు పెద్ద మొత్తంలో జరిగే అవకాశం ఉన్నందున ఇలాంటి అవగాహన కార్యక్రమం ద్వారా కొంతవరకైనా మార్పు వస్తుందని తెలిపారు.షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బి జ్ఞానేశ్వరి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని పురోహితులు, పాస్టర్లు, ఖాజిలు మత పెద్దలతో కలిసి బాల్య వివాహాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హనుమకొండ సిడిపీవో ఎం విశ్వజ, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ కె రజిత, షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బి జమున, ఈ చామంతి, బి జగన్ తదితరులు పాల్గొన్నారు.



## పది ఫలితాలు ప్రభుత్వ పాఠశాల ముందంజ

### మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్




వర్ధన్నపేట మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ 30: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో వర్ధన్నపేట మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో అధిక శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్ తెలిపారు. బుధవారం వర్ధన్నపేట మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ఫలితాలను విలేకరులకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట మండల పరిధిలోని తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మూడు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యార్థులు అధిక శాతంలో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండల పరిధిలోని చెన్నారం, లేబర్తి, రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా మిగతా 6 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 90 శాతం కు పైగా ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. వర్ధన్నపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా కేజీబీవీ విద్యార్థులు 89.3, మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు 94.7 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మంచి ఫలితాల సాధన కోసం కృషి చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఎంఈఓ శ్రీధర్అభినందనలు తెలిపారు.



## ఘనంగా ఎంపిడిఓ శ్యామ్ సుందర్ పదవి విరమణ

### సన్మానించిన తోటి ఉద్యోగులు... పలువురు రాజకీయ నాయకులు

మల్హార్, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్యామ్ సుందర్ బుధవారం పదవి విరమణ చేస్తుండడం తో కార్యాలయ తోటి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు నాయకులు ఎంపిడిఓ పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిలుగా మాజీ ఎంపిపి మలహాల్ రావు, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితేల రాజయ్య పాల్గొని మాట్లాడారు ప్రతి ఉద్యోగికి పదవి విమరణ అనేది వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు వారు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం ఎంపిడివో శ్యామ్ సుందర్ మాట్లాడుతూ మలహార్ మండలం లో నా పదవీమరణ పొందటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మండలానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానికి అని అన్నారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు, ఐకేపిసిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, మండలం లోని ప్రజాప్రతినిధులు, పలువురు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం .







దంతాలపల్లి ఏప్రిల్ 30 (సూర్య న్యూస్ )జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దంతాలపల్లి లో పదవ తరగతి వార్షిక పరీక్షలలో 118 మందికి గాను117 మంది పరీక్షలకు హాజరు కాగా 115 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వేణుమాధవ్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పాఠశాలలో .98.29%తో ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు, ప్రైవేట్ పాఠశాల కంటే దీటుగా విద్యార్థులకు విద్యాబోధన అందించామని మేము అనుకున్న ఫలితాలు కంటే మంచి ఫలితాలు సాధించడం జరిగిందని ఆయన అన్నారు ప్రభుత్వ పాఠశాల అంటే ఎవరు చిన్నచూపు చూడవద్దని విద్యార్థులు నిరూపించారని ఆయన తెలియజేశారు పాఠశాల టాపర్ లుగా దీకొండ వర్షిత. 579, బానోతు జోత్స్న. 576, మనుపాటి తేజశ్రీ 567 మార్కులతో టాపర్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లా వేణు మాధవ రెడ్డి , ఏ ఏ పీ సి చైర్ పర్సన్ లావణ్య సతీష్ మరియు ఉపాధ్యాయ బృందం టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను అభినందించారు. ధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇంచార్జ్ విజయపాల్ రెడ్డి, డైరెక్టర్ గోపాల్ నాయక్, హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్( సూర్య): మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీవాసి కురింద సంజీవ కుమార్తె వివాహానికి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి.జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్.గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల యాకయ్య. మండల కార్యదర్శి సూర్య గంగయ్య. టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు.టౌన్ కార్యదర్శి సూర శ్రీను. మండల కాంగ్రెస్ నాయకులు ఓర్సు రాజేందర్. నాగెల్లి వీరస్వామి. డ్రైవర్ సాంబయ్య.తంగేళ్లపల్లి కృష్ణ. మండల శ్రీను.యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్ మనోజ్. బెజ్జం మధుకర్. ఆరకాల కళ్యాణ్. కురింద కళ్యాణ్. తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులు

### అంగన్వాడి సమావేశంలో సిఐటిలో చేరికలు

పాలకుర్తి ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య)పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను పాలకవర్గాలు కార్పొరేట్ సంస్థల కోసం కాలరాస్తున్నాయని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ ఆరోపించారు. బుధవారం పాలకుర్తి మండలం లోని కొండాపురం పెద్ద తండాలో అంగన్వాడి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వై ఉపేంద్ర అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్రమక్రమంగా అంగన్వాడీ కేంద్రాలను రద్దు చేసే కుట్రలో భాగమే పీఎం శ్రీ పథకం అని అన్నారు. ఐసిడిఎస్ కు వస్తున్న నిధులను దారి మళ్లించి పీఎం శ్రీకి ఖర్చు చేస్తున్నారన్నారు. అంగన్వాడీ కేంద్రాల ఖుషి ఫలితమే దేశంలో పోషిక ఆహారం లోపం తగ్గిందన్నారు. బాలింతల జబ్బుల నివారణ. పోలో నివారణ వంటి విషయంలో అంగన్వాడీల పాత్ర కీలక మనిఅంగన్వాడీ కేంద్రాలను బలహీనపరచడం వలన బలహీన వర్గాల ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకే యాప్ ను అమలు చేయాలని. పిఎఫ్. ఈఎస్ఐ




ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ, అంగన్వాడి నాయకులు ఏ గీతారాణి, కే సుజాత, ఏ నిర్మల, బి వాణి, బి మీనా, జి ఏలేంద్ర, జి వనదేవత, జి నవిత, కే విజయలక్ష్మి, సిహెచ్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వరుని ఆదర్శాలే ఆచరణీయాలు

### బసవ జయంతి వేడుకలో వక్తలు

### పాలకుర్తిలో సంప్రదాయంగా 882వ జయంతి

పాలకుర్తి ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య)12వ శతాబ్దంలో ప్రభవించిన గొప్ప సంఘ సంస్కర్త, సమసమాజ స్థాపకుడు బసవేశ్వరుని ఆదర్శాలే భారత దేశానికి సదా ఆచరణీయాలని వక్తలు అని సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు డా. రాపోలు సత్యనారాయణ,పాలకుర్తి దేవస్థాన ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న లు ప్రస్తుతించారు. బసవేశ్వరుని 892 వ జయంతిని పాలకుర్తి మండల కేంద్రం లోని సోమనాథ కవి స్మృతి వనంలో బుధవారం సోమనాథ కళాపీఠం, శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించారు. బసవ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ బసవ పురాణం రచించిన సోమనాథుని జన్మస్థలంలో జరుపుకొన్న ఈ జయంతి వేడుక విశేషమైనది అన్నారు. వేమన, వీరబ్రహ్మం తాత్వికత మూలాలు బసవన్నయేనని, కార్ల్ మార్క్స్ కంటే ముందే సామ్యవాద స్థాపనకు బసవన్న కృషి చేశాడని, భారత రాజ్యాంగ మౌలికతకు బసవన్న ఆదర్శాలనే అంబేద్కర్ స్వీకరించాడని అన్నారు. అంతేకాదు ఈనాటి




ప్రజాస్వామిక పార్లమెంట్ వ్యవస్థకు మూల పురుషుడు కూడా బసవన్నే అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు డా. మార్గం లక్ష్మీనారాయణ, దేవస్థానం పర్యవేక్షకుడు కె వెంకటయ్య, ఉప ప్రధాన అర్చకుడు దేవగిరి రమేష్, ఓం ప్రకాష్, మేరుగు మధుసూదన్, దాసరి యాకయ్య, కూరపాటి సుదర్శన్, సింగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# "కగార్" పేరుతో దాష్టీకం..!




### కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ ఆపాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్

భీమదేవరపల్లి, ఏప్రిల్ 30(మేజర్ న్యూస్ సూర్య):ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం దాష్టీకం ప్రదర్శిస్తోందని, దేశ పౌరులను పిట్టల్ని కాల్చినట్టుగా కాల్చి చంపుతోందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని మల్లారం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆదరి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. ఛత్తీస్ ఘడ్, తెలంగాణ సరిహద్దుల్లో సాయుధ బలగాల మోహరించి, ఎన్ కౌంటర్ పేరుతో అమాయకులను కాల్చి చంపే హక్కు కేంద్రానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని కోరారు. చర్చలకు వస్తామంటే కూడా చంపడం సరైన విధానం కాదన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న కమ్యూనిస్టులను అతి కిరాతకంగా చంపడం దుర్మార్గమైన చర్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కేంద్ర బలగాలు సృష్టిస్తున్న ధమనకాండను వెనక్కు తీసుకునే విధంగా న్యాయస్థానాలు ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొంగల రామచంద్రారెడ్డి, పప్పు రాజమౌళి, శ్యామల, రాజేశం, వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ చేసిన ఆర్యవైశ్యులు



పాలకుర్తి ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య) అక్షయ తృతీయ ను పురస్కరించుకొని పాలకుర్తి ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. వేసవిని దృష్టిలో పెట్టుకుని ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. రాపాక ఉదయ్,చారగొండ్ల ప్రసాద్, నారసింహుల ప్రకాష్, కస్తూరి వాసుదేవ్ ల ఆధ్వర్యంలో పాలకుర్తి రాజీవ్ చౌరస్తా లో ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాపాక ఉదయ్,పాలకుర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు గజ్జి చంద్రమౌళి మరియు తదితరులు

## కొలతల ప్రకారం పనులు చేయాలి: ఎంపీడీవో వీరేశం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 30(మేజర్ న్యూస్ సూర్య):ఉపాధి హామీ కూలీలు ప్రతిరోజు రూ.307 కూలి గిట్టుబాటు అయ్యేలా కొలతల ప్రకారం పనులు చేయాలని ఎంపీడీవో వీరేశం సూచించారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి లో ఉపాధి హామీ పథకం కింద మత్స్యకారుల కోసం నూతనంగా నిర్మిస్తున్న ఫిష్ ఫౌండ్ ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట కూలి రోజుకు రూ.307 పొందడం ద్వారా ఆ కుటుంబానికి వంద రోజులకు గాను రూ.30,700 సంపాదించుకునే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల వద్ద తప్పనిసరిగా నీడ, మంచినీటి సౌకర్యం, ప్రథమ చికిత్స సౌకర్యాలు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి అనంతరెడ్డి, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు..

### పది ఫలితాలలో వివేకవర్ధిని ప్రభంజనం..





కేసముద్రం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన 10వ తరగతి వార్షిక ఫలితాలలో మండల కేంద్రంలోని వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.ఎండి.రిజ్వానా 581/600, బి.తేజస్విని 580/600, బి.రోహిణి 578/600,ఎస్డి.హార్సియా 578/600, ఎం.లాస్య 575/600 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీద నవీన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అధికారులను అడ్డం పెట్టుకొని మేడే జెండా గద్దె (అమరుల స్మృతి చిహ్నం)ను కూల్చివేయించిన కాంగ్రెస్ నాయకులు

**మేడే సాక్షిగా అమరవీరులకు అవమానం**

**కుల సంఘం ముసుగులో కాంగ్రెస్ నేతల దిగజారుడు రాజకీయాలు**

**అమరుల స్మృతి చిహ్నం కూల్చివేతపై స్థానిక ఎమ్మెల్యే స్పందించాలి**

**సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి సాంబయ్య**



పాలకుర్తి ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య)మేడే సందర్భంగా పాలకుర్తి చౌరస్తాలో నిర్మించిన అమరు వీరుల స్మృతి చిహ్నాన్ని కొందరు కాంగ్రెస్ నేతలు దుర్బుద్ధితో కూల్చివేయడాన్ని సిపిఐ (ఎంఎల్) లిపరేషన్ జనగాం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య తీవ్రంగా ఖండించారు. బుధవారం పాలకుర్తిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో మేడే గద్దె (అమరవీరుల స్మృతి చిహ్నం) నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. దీని నిర్మాణానికి స్థానిక పంచాయతీ కార్యదర్శిని సంప్రదించామని, అలాగే ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి వారి మౌఖిక అనుమతితో నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. పక్కనే కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన దిమ్మ ఉందని, దానికి ఎలాంటి ఆటంకం కలగకుండా రోడ్డు మధ్యలో డివైడర్ పైన స్మృతి చిహ్నం నిర్మాణం చేశామని తెలిపారు.మేము సామాజిక అవగాహన తో రాజీవ్ గాంధీ విగ్రహం కూల్చాలనే అఖిల పక్ష భేటీలో రాజీవ్ వొగ్రహాన్ని కాపాడాలని కోరిన సంగతి కాంగ్రెస్ నేతలు అప్పుడే మారిచిపోయార? అని ఆయన అన్నారు. అయితే స్థానిక కాంగ్రెస్ నాయకులు కుల సంఘం ముసుగులో అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి స్మృతి చిహ్నాన్ని దగ్గరుండి తొలగించారని తెలిపారు. తద్వారా పచ్చి అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్నారని, అధికారం ఉందని అహంకారంతో విర్రవీగుతున్నారని తెలిపారు. ఇలాంటి నీచమైన రాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. ఈ కూల్చివేత ఘటనపై స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించాలని, వారి పార్టీ నాయకులు అనుచరులు చేస్తున్న అరాచకాలను గుర్తించాలని సూచించారు. అమరవీరుల స్మృతి చిహ్నాన్ని పున నిర్మించేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి సూచించారు. అధికారులు అధికార పార్టీ చేతిలో పావులుగా మారొద్దని, కాంగ్రెస్ పార్టీ నాయకుల తొత్తులుగా వ్యవహరించవద్దని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జీడీ సోమయ్య,తాళ్లపెల్లి మల్లయ్య,మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు,గాయాల బాబు,గ్యారా రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి హక్కుల సాధనకు ఐక్య ఉద్యమం: సిఐటియు




**అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**

**కార్మిక హక్కుల సాధన కోసం సిఐటియు ఉద్యమిస్తుంది**

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న**

**- కొడకండ్ల ప్రాజెక్టు నాయకురాలు ఎండి మహమ్ముదా**

**సిఐటియులో చేరిన అంగన్వాడీలు**

దేవరుప్పుల ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య):శ్రామిక వర్గంపై శ్రమ దోపిడీని నివారించవచ్చు.. అదే దృఢ విశ్వాసంతో సిఐటియు పని చేస్తుందని, అంగన్వాడీ హక్కుల సాధన కోసం అందరూ కలసికట్టుగా ఐక్యంగా ఉద్యమిద్దామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలో అంగన్వాడీలు ఏర్పాటు చేసిన సమావేశానికి ఎండి మహమ్ముదా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బలహీన పరచడం కోసమే పిఎం శ్రీ పథకం కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిందని క్రమక్రమంగా అంగన్వాడీ కేంద్రాలను రద్దు చేసే కుట్రలో భాగమే ఈ పిఎం శ్రీ పథకం అన్నారు. ఐసీడీఎస్ కు వస్తున్న నిధులను దారి మళ్లించి పిఎం శ్రీ కి ఖర్చు చేస్తున్నరన్నారు. జీవో నెంబర్ 14 ను వెంటనే రద్దు చెయ్యాలని ఆమె డిమాండ్ చేశారు. అంగన్వాడి కేంద్రాల కృషి ఫలితమే దేశంలో పౌష్టికాహార లోపం తగ్గుదల బాలింతల జబ్బుల నివారణ పోలియో నివారణ వంటి విషయాల్లో దేశం అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందన్నారు. గత 50 సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రాలు అశేషమైన కృషి ఫలితంగా 15 రకాల జబ్బులు నివారించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది అన్నారు. అంగన్వాడి కేంద్రాలు బలహీన పరచడం వలన బలహీన వర్గాల ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఇప్పటికే పూర్వ ప్రాథమిక విద్య కొనసాగిస్తున్నారని దీన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి అంగన్వాడి కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించాలని కోరారు. నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వినాశకర విధానాలు ఐసిడిఎస్ కు ప్రజలకు దూరం చేస్తున్నాయని ఐసిడిఎస్ రక్షణ అంగన్వాడి కేంద్రాల బలోపేతం కోసం సిఐటియు నిరంతరం కృషి చేస్తుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఒకే యాప్ ను అమలు చేయాలి మినీ టీచర్స్ కు పెండింగ్ లో ఉన్న 11 నెల వేతనం విడుదల చేయాలి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఉద్యోగ భద్రత లేక అంగన్వాడి కేంద్రాల్లో అధికారుల వేధింపులు ప్రజాప్రతినిధుల వేధింపులు గ్రామస్థాయి రాజకీయ నాయకుల వేధింపులు రోజు రోజుకు తీవ్రతరం అవుతున్నాయని ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన గుడ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచాలని కోరారు. అంగన్వాడి కేంద్రాల్లో పక్కా భవనాలు మరుగుదొడ్ల సౌకర్యం బీరువాలు లేక రికార్డులు భద్రపరచుకోవడానికి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని బల్లాలు కుర్చీలు లేక ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. సెక్టార్ ప్రాజెక్టు పోషకాహార మీటింగులు బిఎల్వల డ్యూటీలు వల్ల అంగన్వాడి కేంద్రాల్లో ఉండలేక ఇబ్బందులు పడుతున్నారని వారికి ఇతర పథకాలు సర్వే డ్యూటీలు వెయ్యొద్దన్నారు. అంగన్వాడి కేంద్రాలకు మే నెల సెలవులు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం దేవరప్పుల ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడి టీచర్లు వివిధ యూనియన్ల నుండి అంగన్వాడీ టీచర్లు ఆయాలు సిఐటియు లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ పిఎన్ఎమ్ జిల్లా నాయకులు ఇంటి వెంకటరెడ్డి సిఐటియు నాయకులు అంగన్వాడి టీచర్లు రామతార రజిత విజయ కుమారి యాదమ్మ భాగ్య శోభ సులోచన రాణి అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాల్లో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు



భీమదేవరపల్లి, ఏప్రిల్ 30(మేజర్ న్యూస్ సూర్య):భీమదేవరపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో భీమదేవరపల్లి మండలంలో 97.44 శాతం ఫలితాలు నమోదైనట్లు ఎంఈఓ సునీత రాణి తెలిపారు. మండల వ్యాప్తంగా 352 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 343 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వెల్లడించారు. వంగర పీవీ రంగారావు బాలికల విద్యాలయం విద్యార్థిని కన్నవేణి సింధు 566 మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని దొండ అక్షయ 556 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది.మండల స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈఓ సునీత రాణి, ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా, రెహమాన్ అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పెద్దవంగర, ఏప్రిల్ 30, (సూర్య న్యూస్)పెద్దవంగర మండలంలోని బావోజీ తండా కాంగ్రెస్ నాయకుడు భానోత్ రామ్ సింగ్ కుమార్తె సునీత-రఘురాం ల వివాహ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇంచార్జ్ విజయపాల్ రెడ్డి, డైరెక్టర్ గోపాల్ నాయక్, హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి వార్షిక ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం....









**ఉమ్మడి కేసముద్రం మండలంలో 12/14 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత...**

**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు..**

**ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు పెరుగుతున్న విశ్వాసం...**

**ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగే అవకాశం...**

కేసముద్రం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి వార్షిక ఫలితాలలో ఉమ్మడి కేసముద్రం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ప్రభంజనం సృష్టించాయి. ఉమ్మడి కేసముద్రం మండలంలో ఉన్న 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 12 ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు 100 కు 100 శాతం ఉత్తీర్ణత సాధించి,విజయ దుందుభి మోగించి ఔరా అనిపించారు. ఉమ్మడి కేసముద్రం మండలంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ఉన్నత పాఠశాలల్లో కేసముద్రం విలేజ్ విద్యార్థులు 18/18 ఉత్తీర్ణత సాధించగా (గుండెల యశ్వంత్ 569/600),కల్వల 42/42 , (కె.తేజశ్విని 576/600 ), పెనుగొండ 42/42 (సిహెచ్ స్నేహ 573/600), ఉప్పరపల్లి 12/12 (ఎల్ త్రివేణి 546/600), తాళ్లపూస పల్లి 25/25 (బోడ సందీప్ 520/600), ఇనుగుర్తి సోషల్ వెల్ఫేర్ పాఠశాల 78/78 (ఎస్.శృతి 568/600),ఇనుగుర్తి 49/49 (వి.సౌమ్య 538/600),ఇంటికన్నె 06/06 (కె.పూజిత 526/600), కాట్రపల్లి 06/06 (బి.దీపిక 549/600), కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం 27/27 (బి. వర్షిని 553/600), ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ 95/95 (బి. మనీషా 575/600), కోమటిపల్లి 18/18 (ఎం సంజన 531/600), పాఠశాలలు ఉండగా కేసముద్రం స్టేషన్ 61/62 (ఆర్.సంతు 564/600), కల్వల మోడల్ స్కూల్ 91/92 (కె.మనస్విని 581/600), ఉత్తీర్ణత, మార్కులు సాధించి సత్తా చాటాయి.మానుకోట జిల్లాకు ఆదర్శంగా నిలిచిన కేసముద్రం, ఇనుగుర్తి మండలాలు....ఉమ్మడి కేసముద్రం మండలంలోని మొత్తం 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గాను 12 పాఠశాలలు 100/100 శాతం, రెండు పాఠశాలలు 99/100 శాతం ఉత్తీర్ణత సాధించి మహబూబాబాద్ జిల్లాకు ఆదర్శంగా నిలిచాయని కేసముద్రం,ఇనుగుర్తి మండలాల విద్యాధికారులు కాలేరు యాదగిరి, జంగా రూపారాణి తెలిపారు. కాగా పదవ తరగతి విద్యార్థుల విజయానికి కృషిచేసిన ఆయా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని మండల విద్యాధికారులు అభినందించారు.

# జనగణనలో కులగణనకు గ్రీన్ సిగ్నల్

**ప్రధాని మోడీకి ధన్యవాదాలు**

**వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు**



హసన్పర్తి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ (సూర్య).బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జనగణనలో కులగణన చేపట్టి..బీసీల లెక్కలను బయటకు తీసి..జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో గత నాలుగు దశాబ్దాలుగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాజుల శ్రీనివాస్ చేస్తున్న పోరాట ఫలితం నేడు ఫలించబోనుంది. జాజుల శీనన్న పోరాటానికి కేంద్ర ప్రభుత్వం తలొగ్గి జనగణనలో కులగణన చేపట్టేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. ప్రధాని నరేంద్ర మోడీకి, తెలంగాణలో కులగణన చేపట్టి, రాష్ట్ర అసెంబ్లీలో బిల్లును ఆమోదించి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన బీసీల పోరుగర్జనకు మద్దతిచ్చి, పోరుగర్జనకు హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సమాజం తరపున బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయ జనగణనలో కులగణనను చేర్చాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదన్నారు. సామాజిక న్యాయం, సమతా స్థాపన దిశగా ఇదొక గొప్ప ముందడుగన్నారు. 1931 తర్వాత దేశ చరిత్రలో కులగణనపై కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయడం ఇదే తొలిసారన్నారు. దేశంలోని అనేక వర్గాలకు ఈ నిర్ణయం న్యాయాన్ని చేకూర్చనుందన్నారు. సమాజంలోని వాస్తవిక పరిస్థితులను పసిగట్టి, సముచిత ప్రాతినిధ్యం కల్పించే మార్గాన్ని కల్పిస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో సుమారు 55% శాతం జనాభా ఓబీసీలుగా ఉన్నారన్న అంచనాలున్న, వారి స్థితిగతులపై అధికారిక గణాంకాలు లేనందున, పేదలు, వంచిత వర్గాల డేటా లేకపోవడంతో విధానాలు, లక్ష్యాన్ని మిస్ అవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో కులగణనతో వాస్తవాలను వెలుగులోకి తీసుకురావచ్చన్నారు. ఈ నిర్ణయం ద్వారానే సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారుల దాకా చేరే అవకాశం ఉందన్నారు. నిస్సందేహంగా ఇది సామాజిక, సమతా సాధనలో మైలురాయిలాంటిదన్నారు. దీనివల్ల వృద్ధి, ప్రగతిలో భాగస్వామ్యం కల్పించే మార్గాలు విస్తృతంగా మారనున్నాయన్నారు.కులగణన కోసం వేచి చూసిన దశాబ్దాల నిరీక్షణకు కేంద్రం తెరదించిందన్నారు. తెలంగాణ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కులగణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెరిగిందన్నారు. అదే విధంగా ఇప్పటికైనా సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50% శాతం పరిమితిని ఎత్తివేసి..తెలంగాణలో 42% శాతం, బీహార్ లో 65% శాతం రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి, బీసీ కులాల జనాభాను లెక్కించి, బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచే వరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా బీసీల పోరాటాన్ని ఆపేదే లేదని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు.

## కరీం పాషా హెూండా షోరూం ప్రారంభోత్సవానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



గూడూరు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య) బుధవారం రోజు రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీం పాషా హెూండా షోరూం ప్రారంభానికి మహబూబాబాద్ జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి. మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ . గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్. బీరం శ్రీపాల్ రెడ్డి . నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి.మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి . గుడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల యాకయ్య. మండల కార్యదర్శి సూర గంగయ్య.టౌన్ కార్యదర్శి సూర శ్రీనివాస్. మండల కాంగ్రెస్ నాయకులు ఓర్సు రాజేందర్. తంగళ్ళపల్లి కృష్ణ. హుస్సేన్. తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన వరికెల..



నడి కూడ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రైతు రక్షణ సమితి, తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు బుధవారం నడికూడ మండలంలోని గ్రామాలలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ రైతుల అకౌంట్లో వెయ్యాలని కోరారు. అనంతరం రైతులను కొనుగోలు కేంద్రాలలో ఉన్నటువంటి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, జిల్లా నాయకులు చోళ రామారావు మండల నాయకులు వంకే రాజు టింకురాల రాజు సంతోష్ రావు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి ఫలితాల్లో సెయింట్ మేరీస్ విద్యార్థుల ప్రతిభ





హసన్ పర్తి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ (సూర్య).గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి లో గల సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనపరచి మండలంలో ముందు వరుసలో ఉన్నారు. 33 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 19 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. అంతేకాకుండా కాసుల రజనీగంధ 563 మార్కులు, వీసం అదితి రెడ్డి 560, పోలు సాత్విక 559 మార్కులు సాధించి పాఠశాల సత్తాను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. పరీక్షకు హాజరైన 33 మంది ఉత్తీర్ణులై 100% ఫలితాలను సాధించారు. 90 శాతం మంది విద్యార్థులు మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులు కావడం సంతోషదాయకమన్నారు. ఇందుకు, సహకరించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అత్యుత్తమ ఫలితాలకు సహకరించిన అధ్యాపక బృందాని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని తుడుందెబ్బ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకి వినతి పత్రం అందజేత.




**-ఆదివాసులపై జరుగుతున్న దమనకాండను నిలిపివెయ్యాలి.**

**-మండల అధ్యక్షులు అలెం కృష్ణ.**

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.ఏప్రిల్ 30.కేంద్రం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని తుడుందెబ్బ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణ లక్ష్మయ్య,రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, మండల అధ్యక్షులు అలెం కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతు బడా కార్పొరేట్ శక్తులకు ఖనిజ వనరులను అప్పగించడానికి అడవులలో జీవిస్తున్న ఆదివాసి, గిరిజనులను ఖాళీ చేయడమే లక్ష్యంగా కేంద్ర బలగాలు సుమారుగా 20వేల మంది తో ఆదివాసి గిరిజనులను అతికిరాతకంగా చంపివేయడం న్యాయ సూత్రాలకు భిన్నంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. దేశ సరిహద్దులలో ఉగ్రవాదులపై, విదేశీయులపై ఉపయోగించాల్సిన ఆయుధాలను డ్రోన్ లు ద్వారా, యుద్ధ విమానాల ద్వారా బాంబులు వేసి సామాన్య ప్రజలను కిరాతకంగా దారుణంగా హత్య చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే 80 శాతం మంది పేద ప్రజల యొక్క మౌలిక సమస్యలను పరిష్కారం చేయకుండా ప్రశ్నించే వారిపై తీవ్ర నిబంధాన్ని అత్యంత నిర్బంధాన్ని ఉపయోగిస్తూ చంపి వేస్తున్నారు. ఒక పక్క శాంతి చర్చలు జరపాలని మేధావులు ప్రకటిస్తున్నప్పటికీ ఖాతారు చేయకుండా అడవులను కాలు చేసి దోపిడీ దారులకు ఖనిజ వనరులను అప్పగించడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ ,అమిత్ షా ఆశిస్తూ పాలన కొనసాగిస్తున్నారని, భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని ,వారు హెచ్చరించారు తక్షణమే ఆపరేషన్ ఎత్తివేసి, శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జె ఏ సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 10 ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విజయ దుందుభి




**మండల టాపర్ మేఘన, లోకేష్,**

**-ఒక్కరు తప్ప అందరూ పాస్,**

**-మండల మొత్తం 99. 63% ఉత్తీర్ణత,**

పెద్దవంగర, ఏప్రిల్ 30, (సూర్య న్యూస్)తెలంగాణలో విడుదలైన పది ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విజయదున్లు మోగించారు.మండలంలోని 5 జెడ్పీ ఉన్నత పాఠశాలలతో పాటు మహత్మ జ్యోతిభా పూలే, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల్లో ఈ ఏడాది సూమారు 275 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 274 మంది పాసై 99.63 శాతంతో ఉత్తీర్ణులయ్యారు. పెద్దవంగర మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో 58 మందికి 58 మంది, అవుతాపురం జెడ్పీ పాఠశాల్లో 33 మందికి 33 మంది, బొమ్మకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాల్లో 25 మందికి 25, చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల్లో 35 మందికి 35, ఎంజేపీలో 72 మందికి 72, కేజీబీవిలలో 43 మంది విద్యార్థులకు 43 మంది పాసై వంద శాతం సాధించగా మండలంలోని వడ్డెకొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల్లో 09 విద్యార్థులకు గాను 08 మంది పాసై 88.88 శాతంతో మండలంలో వెనకబడ్డారు. కాగా పెద్దవంగర జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కె. మేఘున, చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్. లూకేష్, 577 మార్కులు సాధించి మండల టాపర్ల్ నిలవగా ఎంజేపీ విద్యార్థి జీ. జశ్వంత్ 576 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచినట్లు ఎంఈఓ బుదారపు శ్రీనివాస్ తెలిపారు.

సూర్య
గురువారం 01 మే 2025

## విద్యార్థులు సమ్మర్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి..

### మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు.



నడి కూడ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలంలోని విద్యార్థినీ విద్యార్థులు సమ్మర్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నడికుడ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మే నెల 1 నుండి 15 వరకు సమ్మర్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఈ క్యాంపులో విద్యార్థులకు ఇండోర్ గేమ్స్ ,డాన్స్, యోగ, డ్రాయింగ్, మొదలైన అంశాల పైన శిక్షణ ఇవ్వబడును, కావున నడికుడ మండల పరిధిలో గల 6వ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ సమ్మర్ క్యాంపునకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు . ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులందరూ సమ్మర్ క్యాంపుకు హాజరయ్యే విధంగా చూడాలని ఆదేశాలు జారి చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు మరియు విద్యార్థుల సంఖ్యను పెంచుటకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమం. విజయవంతం చేయాలని తెలియజేశారు.

**టెన్త్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన**
**విద్యార్థులకు శుభాకాంక్షలు**
**జాడి రాజీవ్ గాంధీ.ఆత్మకూర్**
**వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్.**



హసన్పర్తి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ (సూర్య).టెన్త్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువు కొంటూ మంచి ఫలితాలు సాధించిన అందరికీ, ప్రభుత్వ పాఠశాల టీచర్స్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి, వివిధ రంగాలలో ఉన్నత స్థానం సాధించి, సీతంపేట పేరు నిలబెట్టాలని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తుందన్నారు.

# బీసీ సమస్యల పరిష్కార సాధనకై ఉద్యమించాలి.




### -బీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద గౌడ్

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.ఏప్రిల్ 30.తెలంగాణ రాష్ట్రంలో బీసీలు 60 శాతం ఉన్న వారికి రాజకీయపరంగా సామాజికపరంగా వెనుకబడి ఉన్నారని బిసి రాష్ట్ర అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద గౌడ్ అన్నట్లు బయ్యారం మండల బీసీ అధ్యక్షుడు కొరియాల చంద్రయ్య అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ బీసీ ముఖ్య నాయకుల,వక్ఫ్ చట్ట సవరణ సమావేశము నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొని దేశంలో బిసి ఐక్యత సాధన కోసం మరో ఉద్యమానికి సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యారం బిజెపి పార్టీ మండల నాయకులు రాష్ట్ర నాయకులను కలిసి పార్టీ విస్తరణ పై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్,తుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన అధికారులకు ఘన సన్మానం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంల జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించారు. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తు ప్రజలకు భద్రత కల్పిస్తూ, ప్రజాసేవకు అంకితంగా పనిచేసిన వారి సేవలను గుర్తిస్తూ ఈ సన్మాన కార్యక్రమంనిర్వహించబడింది.భూక్యా కిషన్ ఏఎస్ ఐ -1962, జిల్లా స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్నారు. సోమా కుమారస్వామి -881,కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు. స్వర్ణపాక పాపయ్య, హెడ్ కాన్స్టేబుల్ 1575, గంగారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు,మహమ్మద్ అహ్మద్ ఏఎస్ఐ 848, డీసీఆర్ బి లో విధులు నిర్వహిస్తున్నారు.పెద్దిరెడ్డి రమేష్, ఏఎస్ ఐ - 875, మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు. వీరిని జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "పదవీ విరమణ పొందిన అధికారులు తమ జీవితంలో ముఖ్యమైన భాగాన్ని పోలీసు శాఖకు అంకితం చేశారు. వారి కృషి, నిబద్ధత, సేవాభావం శాశ్వతంగా గుర్తించ బడతాయన్నారు.వారు నూతన అధికారులకు ప్రేరణగా నిలిచారు. పదవీ విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా, సుఖంగా జీవించాలని, కుటుంబంతో ఆనందంగా కాలాన్ని గడిపించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాంఅని అన్నారు. సన్మానితులుగా పాల్గొన్న పదవీ విరమణ పొందిన అధికారులు తమ అనుభవాలను పంచుకుంటూ, పోలీస్ జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. వారు సేవ చేసిన సంవత్సరాలను గర్వంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎస్పీ లు తిరుపతిరావు, గంద్రతి మోహన్, విజయ్ ప్రతాప్, సీఐలు నరేందర్, సరవయ్య, సత్యనారాయణ, ఆర్.ఐలు నాగేశ్వర్రావు, అనిల్ ఇతర సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారంతా పదవీ విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహా ప్రతిష్టకు శంకుస్థాపన చేసిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.ఏప్రిల్ 30.బయ్యారం మండలం కొత్తపేట-గంధంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో గంధంపల్లి నుండి సీతంపేట వెళ్లే ప్రధాన రహదారిలో భారత దేశ మొట్ట మొదటి మహిళ మాజీ ప్రధానీ ఇందిర గాంధీ" విగ్రహా ప్రతిష్టకు బుధవారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ మహిళా సాధికారితకోసం ఎంతగానో కృషి చేశారని, ఆమె పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని ఎంతోమంది కార్యకర్తలు కష్టపడి పని చేశారు. ప్రతి గ్రామంలో ఇందిరా గాంధీ విగ్రహాన్ని నిర్మించుకొని స్మరించుకోవాలని కోరారు. కొత్తపేట-గంధంపల్లలో ఇందిరా గాంధీ విగ్రహా ప్రతిష్టకు నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ని, స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల నాయకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు రాము నాయక్, గ్రామ అధ్యక్షులు కారుబోతుల రాంమ్మూర్తి, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, పుల్లూరి బాలరాజు, దానసరి భద్రయ్య, పేరెల్లి నరసయ్య, దేశిని నాగేష్, గట్టు శ్రీను, ఈసం రాంమ్మూర్తి, , పెనుగొండ పుల్లయ్య, మొండితోక యాకుబ్, కొల్లిపాక రవి, గంగావత్ రాంకి, పసుపులేటి సతీష్, భూక్య బాలకృష్ణ, కొండ సంతోష్, బుర్ర దుర్గారావు, మాచర్ల సుక్కయ్య, , కృష్ణ, పున్నం రామయ్య, భూక్య శీను,దారం రఘుపతి ,బుల్లోడు సైదులు, మొలక వీరయ్య, జావాజీ గురువయ్య, ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఏడవ రోజుకు చేరుకున్న ధనరాజు స్మారక జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు



గూడూరు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ ఎన్ రమేష్ కుమారుడు కీర్తిశేషులు ధనరాజ్ స్మారక జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు లక్కీ సిజనల్ 2 టోర్నీ 7 వ రోజు చేరుకోగా బుధవారం 2 మ్యాచ్ లు నిర్వహించిన టీం లలో మద్రిమిట్ట టిమ్ కొత్తగూడ టీమ్ లు గెలుపొందగా అట్టి మ్యాచ్ లలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు నవీన్,సలీం లకు మాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎన్ రమేష్ నాయక్ అందజేశారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేసిన సిద్ధార్థ విద్యాలయం




పాలకుర్తి ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య)పదవ తరగతి ఫలితాల్లో పాలకుర్తి మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయం విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. ఈగ సందీప్ 557 గుమ్మడి రాజు విక్రాంత్ 552 సుడిగాల మమత 545 ఆరూరి అభిరామ్ 543 మదురి విభీషణ్ 543 ఆరూరి అమూల్య 541 రోడ్డ సంజయ్ 541లు మరియు పాఠశాల లోవందకు వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు కరస్పాండెంట్ జక్కుల రవీందర్ ప్రిన్సిపాల్ జక్కుల ఊర్మిళతెలిపారు. తల్లితండ్రుల, ఆశలను నెరవేర్చిన విద్యార్థి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విద్యార్థుల కృషికి అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కరీం పాషా హొండా షోరూం ప్రారంభానికి హాజరైన నూనావత్ రమేష్ నాయక్



గూడూరు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య):గూడూర్ మండల కేంద్రం లో మహమ్మద్ కరీం భాష బైక్ షో రూమ్ బుధవారం రోజున ప్రారంభానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేసిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ వారితోపాటు కన్నబోయిన వెంకన్న టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కమిటీలో దాసగాని సుమ కు చోటు



**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా దాసగాని సుమ ఎన్నిక**

**విద్యార్థుల సమస్యలు పరిష్కరించడమే ఎస్ఎఫ్ఐ లక్ష్యం**

దేవరుప్పుల ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ కు భారత విద్యార్థి సమైక్య రాష్ట్ర కమిటీలో చోటు దక్కింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభలు ఖమ్మంలో జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏప్రిల్ 25 నుండి 27 వరకు ఘనంగా జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షుడు విపి సాను, జాతీయ ఉపాధ్యక్షుడు నితీష్ నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల ఆధ్వర్యంలో 61 మంది సభ్యులతో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా జనగామ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ ఎన్నిక ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దాసగాని సుమ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలో చోటు కల్పించినందుకు కేంద్ర, రాష్ట్ర కమిటీల న్నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడమే ఎస్ఎఫ్ఐ లక్ష్యమని, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాటం చేస్తానని స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే ఆశయాలతో ముందుకు సాగుతానాని సుమ అన్నారు. విద్యార్థుల సమస్యలపైన సుదీర్ఘ పోరాటాలు చేస్తానని, విద్యార్థి నాయకులను ఏకం చేసి విద్యారంగ సమస్యల పరిష్కారం దిశగా అధ్యయనం పోరాటం అనే నినాదంతో ముందుకు సాగుతానని అన్నారు. రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నాకు ఎన్నికకు సహకరించిన ఎస్ఎఫ్ఐ నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయండి....



**మావోయిస్టులతో శాంతి చర్చలు జరపండి... గుగులోతు కిషన్ నాయక్**

మహబూబాబాద్ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య) కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గూగుల్ కిషన్ నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణఛిఛత్తీస్గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్ట లో నెలకొన్న ఉద్రిక్తత వాతావరణాన్ని నిలువరించేలా చొరవ చూపాలని ప్రజా సంఘాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

కేంద్ర బలగాల మొహరింపుతో అడవి బిడ్డలు తీవ్ర భయాందోళనకు లోనవుతున్నారన్నారు. బలప్రయోగంతో కాకుండా చర్చల ద్వారా సమస్య పరిష్కారం అయ్యేలా కేంద్రం వ్యవహరించాలని, ఆదివాసుల హక్కులను ఎవరు కాలరాయొద్దని కేంద్రము మావోయిస్ట్ పార్టీతో శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వ ట్టం ఉపేందర్ , లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, లంబాడి హక్కుల పోరాట సమాఖ్య రాష్ట్ర కోకన్వీనర్ భూక్య శ్రీనివాస్, నిరుద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కర్రె రమేష్, డీఎస్పీ రాష్ట్ర నాయకులు సూర్య ప్రకాష్, సాయి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

### పడిపోయిన కార్పొరేట్ పాఠశాల ర్యాంకులు

### విజయదుంబి మోగించిన ప్రభుత్వ పాఠశాలలు



ఆత్మకూరు , ఏప్రిల్ 30 ,మేజర్ న్యూస్ (సూర్య): పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని అక్కంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థి యాసాల సాయిచంద్ 563/600 సాధించి మండలంలోని ప్రథమస్థానాన్ని కైవసం చేసుకున్నారు. పెద్దాపురం జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థిని ఎస్ శ్రీజ 562/600 ద్వితీయ స్థానం కైవశం చేసుకున్నారు. అలాగే నలుగురు విద్యార్థులు 550 మార్కులు సాధించారు. అలాగే 24 మంది విద్యార్థులకు 500 మార్కులు సాధించాలరని పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత తెలిపారు. గతంలో ప్రైవేటు పాఠశాలలు ర్యాంకులు సాధిస్తే ఈసారి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. మండలంలోని అక్కంపేట తోపాటు పెద్దాపురం జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు, తిరుమలగిరిలోని కస్తూర్బా గురుకుల విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి విద్యార్థుల తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేశారు. డీలపడ్డ ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలు గతంలో కంటే ఈసారి ర్యాంకులు రాకపోవడంతో ప్రైవేట్ పాఠశాల ల యజమానులు డీలాపడ్డారు విద్యార్థులు కూడా ఎన్నో ఆశలతో ర్యాంకులు సాధిస్తామని సాధించకపోవడంతో వారి తల్లిదండ్రుల ఆశలు నిరాశలు గానే మిగిలాయి.

## నూతన దంపతులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన సుంకరబోయిన యాదగిరి-సంధ్య దంపతుల కుమారుడు ఉమేష్ యాదవ్-కళ్యాణి నూతన దంపతుల వివాహం మండల కేంద్రంలోని అక్షర గార్డెన్ లో జరుగగా ఆ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 01 మే 2025

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో మొదటి ప్రాధాన్యత నిరుపేదలకు ఇవ్వాలి



ఆత్మకూరు ఏప్రిల్ 30 , మేజర్ న్యూస్ (సూర్య):. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం మీడియా సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో బడుగు బలహీన పేద వర్గాలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అత్యంత నిరుపేదలైన వారికి ఇండ్లు మంజూరు చేయాలని ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు అర్హులైన పేదలను గుర్తించి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ!



ఆత్మకూరు ,ఏప్రిల్ 30 ,మేజర్ న్యూస్ (సూర్య ):అధిక ఎండల వేడి నేపథ్యంలో ప్రయాణికులకు ఆత్మకూరు మండల కేంద్రంలోని 163 జాతీయ రహదారిపైమహాలక్ష్మి ఎలక్ట్రికల్ ప్రొప్రైటర్ జితేందర్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో ప్రయాణికులుచల్లా సేవించి దాహార్తిని తీసుకుంటున్నారు. ప్రయాణికులు బాటసారులు ఎండలు తీవ్రంగా మండుతుండడంతో రోడ్డుపైకి రావాలంటేనే జంకుతున్నారు. ప్రయాణికులను దాహార్తిని దృష్టిలో పెట్టుకొని ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తూఉండడంతో పలువురు బలభద్ర జితేందర్ ను అభినందిస్తున్నారు.

## హసన్‌పర్తి లో ఘనంగా 894వ మహాత్మ శ్రీ



## బసవేశ్వర జయంతి వేడుకలు.

హసన్‌పర్తి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ (సూర్య).హసన్పర్తిలోని భక్త మార్కండేయ దేవాలయంలో 894వ మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతి కార్యక్రమాలు బుధవారం ఘనంగా భక్తిశ్రద్ధలతో జరగాయి. జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గురుమూర్తి గురుదత్త నేతృత్వంలో ఈ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ జయంతి ఉత్సవంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, గురుమూర్తి భద్రదేవ్, రాజేష్ అయ్యగారు, తాళ్ళ శ్యామ్, చకిలం రాజేశ్వరరావు, వెంకట రెడ్డి, వీరశైవులు, స్థానిక ప్రజలు పాల్గొని మహాత్మ బహరేశ్వరుని ఆశీస్సులు పొందారు. భక్తిమయమైన వాతావరణం నెలకొని,

## టెన్త్ ఫలితాల్లో మెరిసిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు.



### కొత్త గూడ మండలంలో మొదటిసారిగా పది లో వంద ఉత్తీర్ణత.

### ఉపాధ్యాయులను,విద్యార్థులను, అభినందించిన మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ.

కొత్తగుడ ఏప్రిల్ 30(మేజర్ న్యూస్ సూర్య)కొత్త గూడ మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. విద్యాశాఖ బుధవారం రోజున విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో కొత్త గూడ మండలంలో 100/100 శాతం ఫలితాలు నమోదైనట్లు మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ తెలిపారు. మండల వ్యాప్తంగా 238 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 238 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎం ఈ ఓ వెల్లడించారు. మండలంలోని మొత్తం ఎనిమిది పాఠశాలల్లో జడ్.పి.హెచ్.ఎస్ పోగుల్లపల్లి పాఠశాలల్లో - 28 జడ్ పి హెచ్ ఎస్, ఎదుళ్ళ పల్లి - 08 జెడ్ పి హెచ్ ఎస్ ఓటాయి-03 , కేజీబీవీ పోలారం-31, కొత్తగూడ గిరిజన ఆశ్రమ క్రీడా బాలురు పాఠశాల-28, కొత్తగూడ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల-32, సాదిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల-22, గాంధీనగర్ గురుకుల పాఠశాల-86 మొత్తం= 238 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండలంలోని గాంధీనగర్ గురుకుల పాఠశాల కు చెందిన బాలిక లు, మొదటి, రెండవ స్థానాలు నునావత్ రుద్రమ్మ, 552/600, బోడ లిఖిత, 549/600 కొత్త గూడ క్రీడా పాఠశాల విద్యార్థి, మూడవ స్థానం,సపవత్అజయ్,547/600 కేజీబీవీ పోలారం పాఠశాల చెందిన గుగులోతురాగవి 531/600 నాలుగో స్థానంలో నిలిచినట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. మొదటిసారి కొత్తగూడ మండలంలో వంద శాతం రావడం అదేవిధంగా రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లా మొదటి స్థానం రావడానికి కృషి చేసిన డీఈవో అంద్రు రవీందర్ రెడ్డి కి ఉపాధ్యాయులకు కష్టపడి చదివి వంద శాతం సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ అభినందనలు తెలిపారు.

## పథకాల అమలు తీరుపై ప్రజల్లో అసంతృప్తి



### సంక్షేమ పథకాలపై ప్రభుత్వం అఖిలపక్ష మీటింగ్ పెట్టాలి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

భీమదేవరపల్లి, ఏప్రిల్ 30(మేజర్ న్యూస్ సూర్య):రాష్ట్ర ప్రభుత్వ ప్రజా, రైతు సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బొజ్జపూరి వెంకటయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు వెంకటయ్యను శాలువాతో సత్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అర్హులైన రైతులకు రూ. 2 లక్షల పైన రుణాలను కట్టించి రుణమాఫీ చేయాలని కోరారు. గత కేసిఆర్ ప్రభుత్వం గుట్టలు, వెంచర్లు, వ్యవసాయేతర భూములకు రైతు బంధు ఇచ్చి ప్రజాధనం వృధా చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా అందించాలన్నారు. ఇప్పటికి 4 ఎకరాలకు మాత్రమే రైతు భరోసా అందిందని, మిగిలిన రైతులు రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి ఉందన్నారు. రైతు భరోసా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, రెండు పసల్లు పోయిన ఇంత వరకు రైతు భరోసా ఇవ్వలేదని విమర్శించారు. ఇక ఇందిరమ్మ ఇండ్ల కోసం వేలల్లో లబ్దిదారులు ఉంటే సింగిల్ డిజిట్ లో మాత్రమే లబ్దిదారులను ఎంపిక చేయడం వల్ల ప్రజా వ్యతిరేకత వస్తుందన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో చేసినట్లు ఫేజ్ వన్, టూ, త్రీ పద్దతిలో ఎంపిక చేసి అర్హులందరికీ లబ్ది చేకూర్చాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు తీసుకొని పథకాన్ని పారదర్శకంగా అమలు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడీపై పెను గర్జన.. ఆనాటి ఉద్యమానికి గుర్తింపే మేడే

**గొడ్డు చాకిరీ నుంచి విముక్తికి పునాది ఈనాడే..**
**ప్రపంచాన్ని బతికించడానికి సూర్య చంద్రులు కార్మికుల్లా పనిచేస్తారు..**
**ప్రపంచాన్ని నడిపించడానికి కోట్లాదిమంది కార్మికులు సూర్యచంద్రుల్లా రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు**
**అదే మేడే కున్న గొప్పతనం..**



దేవరుప్పుల ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య):ప్రపంచ కార్మికోద్యమానికి ప్రతీకగా ప్రతి సంవత్సరం మే 1న కార్మిక దినోత్సవం నిర్వహిస్తారు. 1886 మే 4న చికాగో నగరంలో 8 గంటల పనిదినం కోసం సమ్మె చేస్తుండగా, పోలీసుల కాల్పుల్లో నలుగురు కార్మికులు మరణించారు. 1904లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్టు సభల్లో 8 గంటల పనిదినం కోసం మే 1న పని నిలిపివేసి నిరసన ప్రదర్శనలు జరపాలని తీర్మానించారు. అలా వివిధ దేశాల్లో మే1న కార్మికులు తమ సమస్యలపై స్పందిస్తూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. మన దేశంలో మేడే సంబరాలు చెన్నై నగరంలో 1923లో జరిగాయి. లేబర్ కిసాన్ పార్టీ ఆఫ్ హిందూస్తాన్ ఆధ్వర్యంలో 1923, మే1న సింగరవేలు చెట్టియార్ నాయకత్వంలో దేశంలోనే తొలిసారి ఎర్రజెండా ఎగురవేశారు. ప్రపంచాన్ని బతికించడానికి సూర్య చంద్రులు కార్మికుల్లా పనిచేస్తుంటే, ప్రపంచాన్ని నడిపించడానికి కోట్లాదిమంది కార్మికులు సూర్యచంద్రుల్లా రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. ఆ కష్టానికి ఫలితాన్ని ఆశించడం ప్రతి ఒక్కరి హక్కు. ఒకప్పుడు మాత్రం అది నేరం. ఎవరైనా ప్రశ్నిస్తే విప్లవకారుడన్న ముద్ర వేసి జైల్లో తోసేవారు. 19వ శతాబ్దం చివరి వరకూ పరిస్థితులు అలానే కొనసాగాయి. ఆరోగ్యాన్నీ, వ్యక్తిగత జీవితాన్నీ పణంగా పెట్టి రోజుకు పన్నెండు గంటలకు పైగా కార్మికులు పని చేసేవారు. దశాబ్దాల తరబడి అదే విధానానికి అలవాటు పడ్డ శ్రామికులు కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీల అండతో మొదట రష్యాలో 'ఎనిమిది గంటలు పని' నినాదాన్ని అందుకున్నారు. అది ఇతర దేశాలకూ పాకింది. చికాగోలో కార్మికులు మే నెల మొదట్లో యాజమాన్యాలకు వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టారు. అప్పుడు జరిగిన గొడవల్లో కొందరు కార్మికులు చనిపోయారు. వారిని స్మరిస్తూ మరుసటి రోజు ఇంకొందరు కవాతు నిర్వహించారు. ఆ సమయంలో ఎవరో ఆగంతకుడు డైనమైట్ విసరడంతో కొందరు పోలీసులూ, సామాన్యులూ చనిపోయారు. ఆ వార్త ప్రపంచవ్యాప్తంగా కార్మిక సంఘాలకు ఆగ్రహం తెప్పించింది. పోరాటాలు ఉద్ధృతమయ్యాయి. ప్రభుత్వాలు దిగొచ్చాయి. పనివేళలను కుదిస్తూ అమెరికా చట్టాన్ని తీసుకొచ్చింది. తరవాత మరికొన్ని దేశాలూ అదే బాట పట్టాయి. మేలో జరిగిన చికాగో దుర్ఘటన గొడ్డు చాకిరీ నుంచి విముక్తికి పునాది వేసింది కాబట్టి, మే 1ని 'ప్రపంచ కార్మిక దినోత్సవం'గా జరుపుకోవాలని, ఆ రోజు శ్రామికులంతా పనికి విరామమిచ్చి వీధుల్లోకి వచ్చి తమ గొంతు వినిపించాలనీ ప్యారిస్‌లో జరిగిన సోషలిస్టు లేబర్ పార్టీల 'సెకండ్ ఇంటర్నేషనల్' సమావేశం నిర్ణయించింది. అదే భారత్ సహా అనేక దేశాల్లో 'మే డే'గా మారింది. చాలా దేశాల్లో ప్రజా ఉద్యమాలకు అదే రోజు శ్రీకారం చుడతారు. ఏదేమైనా కార్మికుల శ్రమను గౌరవించినందుకు జరుపుకునే వేడుకే మేడే. అది నేడే. ఇక మేడే సందర్భంగా సైకత శిల్పం ఎంతగానో ఆకట్టుకుంటోంది.


## ఇందిరమ్మ ఇండ్లకొరకు అడిషనల్ కలెక్టర్ పరిశీలన

### -బీరీశెట్టి గూడెంలో జిల్లాఅడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సవ్ పర్యటన




దంతాలపల్లి ఏప్రిల్30 (సూర్య న్యూస్9 మండలం లోని బీరిశెట్టి గూడెం గ్రామంలో బుధవారం ఆకస్మికంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక గృహ నిర్మాణం కట్టుకునే ఇళ్లను పరిశీలన చేసిన మహబూబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సవ్ టోప్పో, ఈ సందర్భంగా గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల ఎంపికై గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందించడం కోసమే అన్ని రకాలుగా ముందస్తుగానే పరిశీలన చేయడం జరుగుతుందని అన్నారు ప్రతి గ్రామంలో కూడా అధికారులు సమగ్ర పరిశీలన చేసిన తర్వాతనే ఇళ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని ఆయన తెలియజేశారు ఎక్కడైతే ఇల్లు కట్టాలనుకుంటున్నారో పరిశీలించి లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలియజేశారు నిజమైన లబ్ధిదారులకు ఇల్లు అందేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్ మండల వ్యవసాయ అధికారిని పి వాహిని పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

## నత్తి కోర్నేలుకు దళిత రత్న



ఆత్మకూరు ,ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14 అంబేద్కర్ జయంతి రోజు న సోషల్ ఆర్గనైజేషన్ ప్రజా సంఘాలలో నిత్యం పని చేసిన వారిని ఎంపిక చేసి అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ వర్కింగ్ కమిటీ చైర్మన్ ఇటుక రాజు ఆధ్వర్యంలో నత్తి కోర్నేల్ చేసిన సంఘ సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు ఇచ్చారు . ఈ సందర్భంగా అవార్డు గ్రహీత నత్తి కోర్నేలు మాట్లాడుతూ, నాకు దళితరత్న అవార్డు రావడానికి సహకరించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య ఎస్సీ డిపార్ట్మెంట్, టి పి సి సి కార్యదర్శి ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ దళితరత్న దబ్బేట రమేష్, మల్కాజిగిరి జిల్లా చైర్మన్ ఎస్సీ డిపార్ట్మెంట్ పత్తి కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు